


శుక్రవారం | 3 | మే | 2024 పేజీలు: 9

# పార్లమెంట్ అభ్యర్థి చామలను ఎమ్మెల్సీ, అభ్యర్థి తీన్మార్ మల్లన్నను సన్మానించిన ఎడమ ప్రవీణ్



భువనగిరి,మే 2 (ప్రజాజ్యోతి): భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం ఎన్ఎస్ యు ఐ సమావేశంలో ఎన్ ఎస్ యుఐ రాష్ట్ర అధ్యక్షుడు,ఎమ్మెల్సీ వెంకట్ బల్మూరుని,పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని,గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గార్లను యాదాద్రి భువనగిరి జిల్లా యువజన కాంగ్రెస్ నాయకుడు ఎడమ ప్రవీణ్ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ,గడప,గడప కు వెళ్లి కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న 6గ్యారంటీ లను ప్రజలకు వివరిస్తూ,భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి,చామల కిరణ్ కుమార్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించేలా కృషి చేస్తామని అన్నారు.



# నా ప్రాణం పోయినా మునుగోడును వదలను

## మునుగోడు అభివృద్ధి నా లక్ష్యం
## త్వరలో కేసీఆర్ కుటుంబం అంతా జైలుకు వెళ్లక తప్పదు
## షెడ్డు కు వెళ్లిన కారు మళ్లీ రాదు
## మునుగోడు కు సాగునీరు తీసుకువస్తా..
## ఉచిత బస్సుతో మహిళలు సంతోషంగా ఉన్నారు
## ప్రభుత్వ హామీలన్నీ నెరవేరుస్తాం
## భువనగిరి ఎంపీగా చామల కిరణ్ కుమార్ రెడ్డి ని గెలిపించాలి
## భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

సంస్థాన్ నారాయణపురం, మే 02, (ప్రజాజ్యోతి) : నా ప్రాణం ఉన్నంతవరకు మునుగోడు ప్రజలతోనే ఉంటారని మునుగోడు ఎమ్మెల్యే, భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జ్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గురువారం భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి భారీ ఎన్నికల ర్యాలీలో పాల్గొన్నారు. వేలాది మంది మహిళలు, గిరిజనులు, గౌడన్నలు, బడుగు బలహీన వర్గాలు పాల్గొన్నారు. గ్రామ శివారు నుంచి ర్యాలీగా స్థానిక చౌరస్తా వరకు వచ్చారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసమే తామంతా పార్లమెంట్లో పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించామన్నారు. ప్రత్యేక తెలంగాణ సాధిస్తే అందులో కేసీఆర్ కుటుంబం పదవులను అనుభవించి కోట్లాది రూపాయల ధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించారు. రాష్ట్రాన్ని లూటీ చేసి ఏడు లక్షల కోట్ల అప్పుల్లో ముంచారన్నారు. కెసిఆర్ కుటుంబమంతా అవినీతిలో మునిగి తేలారని ధ్వజమెత్తారు. అందుకే కవిత లిక్కర్ కేసులో జైల్లో ఉన్నారన్నారు. త్వరలోనే కెసిఆర్, కేటీఆర్ ,హరీష్ రావులు కూడా జైలుకు వెళ్లక తప్పదని హెచ్చరించారు. జైలలో వారందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు

..మిగతా 2లో

# రఘువీర్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

## బిజెపి, బీఆర్ఎస్ లా మోసపూరిత మాటలను నమ్మొద్దు

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



నడిగూడెం ,మే 02,ప్రజా జ్యోతి: ఢిల్లీ స్థాయిలో నిలబెట్టిన కోదాడ నియోజకవర్గ ప్రజలకు ఈ జన్మంతా సేవ చేసుకుంటానని, ఈ ఎన్నికల్లో బీజేపీ,బిఆర్ఎస్ పార్టీ లకు ఓటేస్తే మూసి నదిలో వేసినట్లేనని, రాష్ట్రంలో ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి డిల్లీలో ప్రజా పాలనకు నల్లగొండ ప్రజల శ్రీకారం చుట్టాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం నడిగూడెం మండల కేంద్రం లో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండల అధ్యక్షులు బూతుకూరి వెంకట రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ...సారూ కారు సర్కార్ అన్న కవిత్ ఇప్పుడు ఢిల్లీ తీహార్ జైబులో ఉందని అన్నారు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటి రెడ్డి బ్రదర్స్ తో కంటే మనం ఎక్కువ మెజారిటీతో ఎంపి అభ్యర్థి రఘు వీర్ రెడ్డిని గెలిపించి పార్లమెంట్ కు పంపాలని దిశానిర్దేశం చేశారు. ఇంకా 10 రోజుల సమయం ఉందని, అసెంబ్లీ ఎన్నికల్లో ఎలా కష్టపడి పని చేసారో ఈ పార్లమెంట్ ఎన్నికలకు కూడా అలాగే పని చేయాలని కార్యకర్తలను కోరారు.మండలంలో

..మిగతా 2లో

# రాష్ట్రంలో మళ్లీ బిఆర్ఎస్ ప్రభంజనం వీస్తుంది

## 14ఎంపి సీట్లు గెలుస్తాం - మాజీ ఎంపి బడుగుల లింగయ్య యాదవ్

## కెసిఆర్ సుడిగాలి పర్యటనకు అనుహస్పందన.. తట్టుకోలేక కుట్రలు

## అభివృద్ధిపై చర్చకు తాము సిద్ధమంటూ..జనా కు సవాల్




# భానుడి భగభగ

-వీస్తున్న వడగాలులు....

-వేసవిలో నిప్పులు కురిపించనున్న సూర్యుడు

-రోజు రోజుకు క్రమంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు





## రఘువీర్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

మొదటి పేజీ తరువాయి...

పెండింగ్ లో ఉన్న ప్రతి సమస్య ను పరిష్కారిస్తానని హామీ ఇచ్చారు.మీరు కష్టపడి భారీ మెజారిటీ ఇవ్వండి,నియోజ సంస్థల ఎన్నికల నాడే రాహుల్ గాంధీ యాత్రలు చేస్తున్నారని, అందరి బాధలు వింటున్నారని, ఆగష్టు 15 నా టికి 2 లక్షల రుణమాఫీ చేయకుంటే నేను కూడా దేనికైనా రెడీ అన్నారు. అబద్దాల అగ్గిపెట్టె హరీష్ రావు మళ్ళీ రాజీనామ డ్రామ ఆడుతున్నాడని..12 రోజులు కష్టపడి పని చేసి చెయ్యి గుర్తు మీద ఓటు వేసి కుందూరు రఘువీర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి,మాజీ మంత్రి జానారెడ్డి,కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, జడ్పీటీసీ బాణాల కవిత నాగరాజు,సిపిఐ ఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జమియాత్ ఉలేమా ఎ హింద్ మండల అధ్యక్షులు నజీర్ ఖాస్మిని సన్మానించిన వినోద్ కుమార్



కొండ మల్లేపల్లి మే 02 ప్రజా జ్యోతి: కొండమల్లేపల్లి మండల కేంద్రానికి చెందిన ముస్లీం మత పెద్ద మౌలానా నజీర్ ఖాస్మి జమియాత్ ఉలేమా ఎ హింద్ మండల అధ్యక్షుడిగా ఐదవ సారి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా అంబేద్కర్ అవార్డు గ్రహీత పెరుమాళ్ళ వినోద్ కుమార్ శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. వినోద్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ముస్లీంలను చైతన్య పరుచుటలో తన కృషి ఎంత ఉందని కొనియాడారు. ఇక పైన కూడా ముస్లింలను సామాజిక విద్య, వైద్య, ఆర్థిక, రంగాలలో చైతన్య వంతం చేయడంలో ఎంతో కృషి చేస్తూ ఇంకా సమాజం లో ఎన్నో ఉన్నత పదవులు పొంది సమాజ సేవచేస్తు స్పూర్తిదాయకంగా నిలవాలన్నారు.

# నా ప్రాణం పోయినా మునుగోడును వదలను

మొదటి పేజీ తరువాయి...

కట్టిస్తామన్నారు. గత మునుగోడు ఉప ఎన్నికల్లో నన్ను ఒక్కడిని ఓడించడానికి కేసీఆర్ ప్రభుత్వం 100 మంది ఎమ్మెల్యేలను ఎంపీలను మంత్రులను ప్రభుత్వ యంత్రాంగాన్ని మొత్తం మునుగోడుకు తీసుకువచ్చారన్నారు. సాధారణ ఎన్నికల్లో మళ్లీ మునుగోడు ప్రజలు తనను 40 వేల మెజార్టీతో గెలిపించినందుకు ధన్యవాదాలు తెలిపారు. తాను ఓడినా గెలిచినా మునుగోడు నియోజకవర్గాన్ని వదిలిపెట్టనని ప్రజలకు హామీ ఇచ్చారు. మునుగోడు కు సాగునీరు అందించి రైతుల కష్టాలను తీరుస్తానన్నారు. మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తూ సంతోషంగా ఉన్నారని వివరించారు. తాను చౌటుప్పల్ నుంచి నారాయణపూర్ వరకు ఆర్టీసీ బస్సులోనే వచ్చారని వారితో ముచ్చటించానని తెలిపారు. ఎన్నికల అనంతరం మునుగోడు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు ఆర్టీసీ బస్సులను నడిపిస్తారని వివరించారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు.



కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తామనీ తెలిపారు. కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒకటి నెరవేర్చలేదు అన్నారు. దళితులకు మూడు ఎకరాలు, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చాడా అని ప్రజలను ప్రశ్నించారు. అందుకే కేసీఆర్ ప్రభుత్వాన్ని మీరంతా సాగనంపారని తెలిపారు. భువనగిరి పార్లమెంటు స్థానంలో యువకుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి ని గెలిపించే బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనపై ఉంచారని గుర్తు చేశారు. తనను గెలిపించిన మీరంతా చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరారు. భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కెసిఆర్ ను ఓడించినట్లుగానే దేశంలో బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలని కోరారు. భువనగిరి నియోజకవర్గాన్ని అనే విధాలుగా అభివృద్ధి చేస్తానని వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ఉన్న కైలాస నేత, ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి, జడ్పిటిసి వీరమల్ల భానుమతి వెంకటేశం, మన్నే నర్సింహారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఏపూరి సతీష్, నాయకులు మందుగుల బాలకృష్ణ, ఉప్పల లింగస్వామి, ముద్దంగుల నరసింహ, జక్కడి చంద్రారెడ్డి, ఎండి అక్బర్, కుక్కల నరసింహ, కరెంటు బిక్షపతి నాయక్ , శ్రీను నాయక్, పరసబోయిన నరసింహ, గుత్తా శేఖర్ రెడ్డి, కత్తుల లక్ష్మయ్య, గణం అంజయ్య, మునగాల రమణారెడ్డి, జనగాం రఘు, జనగాం జంగయ్య, సర్కంటి జనార్దన్ రెడ్డి, కాట్రోత్ రవీందర్, పలువురు మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మళ్లీ బిఆర్ఎస్ ప్రభంజనం వీస్తుంది

**14ఎంపి సీట్లు గెలుస్తాం - మాజీ ఎంపి బడుగుల లింగయ్య యాదవ్**
**కెసిఆర్ సుడిగాలి పర్యటనకు అనుహస్పందన.. తట్టుకోలేక కుట్రలు**
**అభివృద్ధిపై చర్చకు తాము సిద్ధమంటూ..జనా కు సవాల్**

మిర్యాలగూడ, మే 02, ( ప్రజా జ్యోతి ): రాష్ట్రవ్యాప్తంగా బి ఆర్ ఎస్ అధినేత కెసిఆర్ సుడిగాలి పర్యటనకు ప్రజల నుండి అనూహ్య స్పందన వస్తుందని, రాష్ట్రంలో మళ్లీ బి ఆర్ ఎస్ ప్రభంజనం వీస్తుందని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా 14 సీట్లు గెలుస్తామని మాజీ రాజ్యసభ సభ్యుడు, మిర్యాలగూడ నియోజకవర్గ సమన్వయకర్త బడుగుల లింగయ్య యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక బిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 420 హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన తీరుపై నాలుగున్నర నెలలోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కెసిఆర్ కు వస్తున్న అనుహ్య స్పందనను చూసి తట్టుకోలేక బిజెపి,కాంగ్రెస్ పార్టీలు ఈసీ ని అడ్డుపెట్టుకొని కుట్రలు చేస్తున్నారని అన్నారు. సాగర్ ప్రాజెక్టులో డెడ్ స్టోరేజీ ఉన్నా కూడా రైతులకు సాగు, తాగునీరు అందించిన ఘనత తమదని కానీ నేడు సాగర్ ఆయకట్టు ప్రాంతానికి నీరు ఇవ్వలేని పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీలో పదవుల కోసం కొట్లాట తప్ప పరిపాలన పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. కెసిఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తామని, గుడ్లు పీకుతాం, పేగులు మెడలో వేసుకుంటామంటూ స్థాయి మరిచి మాట్లాడుతున్న రేవంత్ వ్యాఖ్యలకు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర వ్యతిరేకత వస్తుందని, అదే స్థానంలో బిఆర్ఎస్ పార్టీకి, కెసిఆర్ కి ప్రజాదరణ లభిస్తుందన్నారు. సమస్యలపై పోరాడేది టిఆర్ఎస్ పార్టీ ఒకటే అన్నారు. ఆనాడు బిజెపి అమలు చేసిన రైతు నల్ల చట్టాలపై తాను పోరాటాలు చేశానని, కాంగ్రెస్ పార్టీ ఎంపీలు నోరు మెదపలేదని అన్నారు. మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు మాట్లాడుతూ జిల్లాకు ఇద్దరు మంత్రులు ఉన్నప్పటికీ సాగునీరు అందించలేని దుస్థితిలో వున్నారని అన్నారు. నాగార్జునసాగర్, టెయిల్ పాండ్ ప్రాజెక్టు ల నుండి ఆంధ్రా వాళ్లు అక్రమంగా నీటిని తీసుకుపోతున్న అసలు సమాచారమే లేక, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరుపై ఆయకట్టు రైతాంగం మండిపడుతుందన్నారు. తమ గోడు ప్రభుత్వానికి తెలిసేలా 14 వేలమంది రైతులు పోస్ట్ కార్డ్ ఉద్యమం ద్వారా ముఖ్యమంత్రికి లేఖలు రాస్తున్నట్లు తెలిపారు. ఇటీవల జానారెడ్డి ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ గతంలో తానుచేసిన అభివృద్ధి తప్ప, పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేయలేదంటూ అంటున్నారని,ఆయనకు దమ్ముంటే అభివృద్ధిపై చర్చించేందుకు తాము లెక్కలతో సిద్ధంగా ఉన్నామని, సమయం, స్థలం ఎక్కడో చెప్పాలంటూ సవాలు విసిరారు. తాము అధికారంలో ఉన్న లేకున్నా ప్రజా సంక్షేమం కోసం ప్రయత్నిస్తామని అన్నారు. ఎంపీ ఎన్నికల్లో బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచి, కేంద్రం నిధులతో అభివృద్ధి చేస్తామని అన్నారు. నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గం ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, అడవిదేవులపల్లి ఎంపీపీ బాలాజీ నాయక్, దామరచర్ల జడ్పిటిసి ఆంగోత్ లలిత హాథీరాం, కుందూరు వీర కోటిరెడ్డి, ధనావత్ చిట్టిబాబు నాయక్,ఎడవల్లి శ్రీనివాస్ రెడ్డి, మిర్యాలగూడ మండల పార్టీ అధ్యక్షుడు సైదులు యాదవ్, చౌగాని భిక్షం, ఎండి షోయబ్,కరీం, తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంటు ఎన్నికల్లో చామల కిరణ్ గెలుపుకు ఎన్ఎస్యుఐ కీలక పాత్ర పోషించాలి

**ఎమ్మెల్సీ,ఎన్ఎస్యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్**





భువనగిరి,మే 2 (ప్రజాజ్యోతి): కాంగ్రెస్ పార్టీలోనే రాజకీయంగా యువకులకు ప్రాధాన్యత - పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ఎన్ఎస్యుఐ కార్యకర్తలు ప్రజలను చైతన్యం చేసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసే విధంగా వచ్చే వారం రోజులు పనిచేయండి - భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి,యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో సాయి కన్వెన్షన్ హాల్ లో ఎన్ఎస్యుఐ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్ అధ్యక్షతన ఎన్ఎస్యుఐ భువనగిరి పార్లమెంటు విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ, ఎన్ఎస్యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్, భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న లు ముఖ్య అతిధులుగాపాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో ఎన్ఎస్యుఐ కార్యకర్తలు గ్రామస్థాయిలో కీలకంగా పనిచేసి అభ్యర్థి గెలుపుకై కృషి చేయాలని, కాంగ్రెస్ పార్టీలోనే యువతకు అధిక ప్రాధాన్యత ఉంటుందని, రాబోయే రోజుల్లో మీరంతా ఉన్నత స్థాయిలో ఉండాలంటే క్షేత్రస్థాయిలో మీరంతా పనిచేసి కాంగ్రెస్ పార్టీ గెలుపుకై కంకణబద్దులు కావాలని, ఎన్ఎస్యుఐ కార్యకర్తలంతా ఈ వారం రోజులు ఓటర్ల వద్దకు వెళ్లి వారికి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో వివరించి అలాగే మోడీ చేసిన మోసాలను వారికి తెలిపి ప్రజలను చైతన్యవంతం చేసి కాంగ్రెస్ పార్టీ గెలుపు దిశగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,టిపిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్,బాలలక్ష్మీ,ఎన్ఎస్యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుర చందన రెడ్డి,జనగామ జిల్లా అధ్యక్షులు,చిలువేరు అభి గౌడ్,సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్,నేషనల్ డెలిగేట్, ఎడమ పవన్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐనాల వినయ్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదలను ఆదుకుంటున్న గాంధీజీ ఫౌండేషన్

**ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ**
**ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయం**
**గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు**





చండూర్ ,మే,02(ప్రజాజ్యోతి):రెండు సంవత్సరములు వరకు ప్రతినెల 20 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ఈ సంవత్సరం జనవరి నెల ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ" కార్యక్రమం గురువారం నాడు స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు ఐదవ నెల సరుకుల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ ...జీవితంలో మా కుటుంబం సంపాదించిన సంపాదనలో కొంత శాతం నిరుపేద ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో,మా కుటుంబ సభ్యులంతా ఆలోచించి తీసుకున్న నిర్ణయం అని, భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు మా గాంధీజీ ఫౌండేషన్ తీసుకువస్తుందని తెలిపారు. నిరుపేదలకు చేసే సేవ దేవునికి చేసే సేవతో సమానమని అన్నారు. మనం పుట్టేటప్పుడు ఏమి తీసుకురాలేదని వెళ్లేటప్పుడు ఏమి తీసుకుపోమని, ఉన్నంతవరకు మా కుటుంబం పేదలకు సేవ చేస్తూనే ఉంటుందని తెలిపారు. అదే విధంగా మండుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకొని చండూరు చౌరస్తాలో గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని, ప్రజలందరూ దీనిని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దోటి వెంకటేష్ యాదవ్, కృష్ణారెడ్డి, గాంధీజీ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి కోడి అరుణ, భూతరాజు దశరథ, కారింగు రామ్మూర్తి, గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, భూతరాజు శ్రీకాంత్, బోడ యాదయ్య, బుషిపాక యాదగిరి, బోడ విజయ్, గోపి, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్, డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు

**జెండా ఎగర వేస్తున్న ఐఎఫ్టియు నాయకులు.**



ఆలేరు మే 02, (ప్రజాజ్యోతి): 138 వ మేడే పురస్కరించుకొని గురువారం ఆలేరు మండలం మందనపల్లి గ్రామంలో ట్రాక్టర్స్, డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మదనపల్లి, జీడికల్ రోడ్డు సమీపంలో ఐఎఫ్టియు నాయకుడు కోటగిరి శేఖర్ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా నాయకుడు గుండు బిక్షపతి మాట్లాడుతూ చికాగో నగరంలో ఎన్ని గంటల పని దినం, యూనియన్ నిర్మాణం, ఓటు హక్కు, కార్మికుల సంక్షేమం, స్వేచ్ఛ, సమానత్వం, వేతనాలు, సౌకర్యాలు, దోపిడి, పీడనలకు వ్యతిరేకంగా కార్మికులు వీరిలోచితంగా పోరాడిన ఫలితమే అరుణ పతాకం అదే మేడే, ఎర్ర జెండాగా 1886లో ప్రపంచంలో కార్మిక వర్గం ముందుకు వచ్చిందని అన్నారు. దూరమైన నిర్బంధాలు అణిచివేత అక్రమ అరెస్టులు కేసులు కార్మికులను చిత్రహింసలకు గురి చేసి జైల్లో బంధించడం వంటి అనేక ప్రజాస్వామిక చర్యలకు ప్రభుత్వాలు యాజమాన్యాలు పూలుకున్నాయని, వాటన్నిటినీ ఎదుర్కొని అనేకమంది కార్మికులు పోలీస్ కాల్పులలో అమరులయ్యారని అన్నారు. మోడీ ప్రభుత్వం, ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు అసంఘటిత రంగంలో ఉన్న ముఖ్యంగా ట్రాక్టర్ డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వాటికి ప్రభుత్వాల గుర్తింపు కార్డులు, బ్యాంకులో సబ్సిడీలపై ట్రాక్టర్లు, ఇతర అవసరాలు తీర్చడంలో నేటి పాలకులు విఫలం చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్స్ డ్రైవర్లు పుర్మా యాదగిరి, దొప్ప మహేష్, ఉట్కూరి బాలరాజు, అన్నెం సిద్ధులు, సిరిమర్తి నరసయ్య, సోకం వెంకటేష్, నోముల ఉపేందర్, డ్యాగల నరసింహారావు, మారబోయిన ఎల్లేష్, బండ నాగరాజు, కర్రె శ్రీకాంత్, నోముల నాగరాజు, నోముల ప్రవీణ్, సోమయ్య తదితరులున్నారు.

## జానారెడ్డి నీ విమర్శించే స్థాయి నీకు లేదు జగదీష్ రెడ్డి

**మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 02(ప్రజాజ్యోతి):కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జానారెడ్డి నీ విమర్శించే స్థాయి నీకు లేదని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి సూర్యాపేట శాసనసభ్యులు జగదీశ్ రెడ్డి పై మండి పడ్డారు.సూర్యాపేట నియోజకవర్గం లో బి.అర్. యస్ ప్రభుత్వంలో జరిగిన అక్రమాలపై సిద్దమా అంటూ మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, జగదీశ్ రెడ్డి కి సవాల్ విసిరారు.సూర్యాపేట లో జరిగిన అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జరిగినవే అని ఆయన అన్నారు.సూర్యాపేట లో ప్రతివర్డ్ లో సి. సి రోడ్లు కాంగ్రెస్ పార్టీ అధికారం లో నే జరిగినవి అని సద్దల చేర్వు సుందరీకరణ విశయం లో నీవు చేసిందేమి లేకపోగ మత్స్యకారుల కారుల నోట్లో మన్ను కొట్టావ్ అని ఆయన విమర్శించారు.మెడికల్ కాలేజీ లో,సూర్యాపేట అభివృద్ధి విశయం లో జరిగిన అక్రమాలపై బహిరంగ చర్చకు నీవు సిద్దమా అనీ ఆయన సవాల్ విసిరారు.జానారెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రానికి చాలా అభివృద్ధి జరిగింది అని జానారెడ్డి ని విమర్శించే స్థాయి కానీ అర్హత కానీ నికు లేదని అయన ఎద్దేవా చేశారు.



# వడదెబ్బ పట్ల అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోట చలం**



కోదాడ టౌన్ మే 2 ( ప్రజా జ్యోతి): కోదాడ పట్టణం లోని కోదాడ ప్రభుత్వాసుపత్రి ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోట చలం ఆకస్మికంగా పరిశీలించారు. అనంతరం ఆసుపత్రిలో జరుగుతున్న వివిధ జాతీయ కార్యక్రమాలపై ఆరోగ్య సిబ్బందితో వైద్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు . అనంతరం వారు మాట్లాడుతూ వైద్య మరియు ఆరోగ్య శాఖ లో పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ వడదెబ్బ గురించి ప్రజలను అప్రమత్తం చేయాలని అన్నారు. వడదెబ్బ లక్షణాలు తీసుకోవలసిన జాగ్రతల గురించి వివరించారు. వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రత, వేడిగాలులు కారణంగాలి లివడదెబ్బ (సన్ స్ట్రోక్), డీహైడ్రేషన్ వచ్చే అవకాశం ఉందని , సాధారణంగా వచ్చే వ్యాధులు సరైన సమయంలో చికిత్స తీసుకోకపోతే ప్రాణాంతకమే అని అన్నారు. వడదెబ్బ లక్షణాలు ముఖ్యంగా చెమట పట్టకపోవడం, వణుకు పుట్టడం లాంటివి ఉంటాయని , వేసవికాలంలో నీరు, పళ్ళ రసాలు, కొబ్బరినీళ్ళు, మజ్జిగ ద్రవపదార్థాలుఎక్కువగా తీసుకోవాలి అని కోరారు. లేతవర్ణం, తేలికైన, కాటన్ దుస్తులు ధరించాలని , రోజూ కనీసం 15 గ్లాసుల నీళు ్ళ త్రాగాలని పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వటం అవసరమని , శుభ్రంగా రెండు పూట్ల స్నానం చేయాలని భోజనం మితంగా చేయాలని, ఎండవేళ ఇంటి పట్టునే ఉండండని బయటికి వెళ్ళాల్సి వస్తే గొడుగు, టోపి వంటివి తీసుకొని వెళ్ళాలని , ఇంట్లో కిటికీలు తెరిచి ఉంచాలని, ఫ్యాన్ వేసి చల్లగా ఉంచుకోవాలని సూచించారు. వేసవిలో మండు వేసవిలో, తీవ్ర ఉష్ణోగ్రత సమయంలో ఎక్కువగా తిరగరాదని , సూర్యకిరణాలకు, వేడిగాలికి గురికారాదని , రోడ్ల మీద చల్లని, రంగు పానీయాలు త్రాగరాదని , రోడ్ల మీద అమ్మే కలుషిత ఆహారం తినరాదని మాంసాహారం తగ్గించాలి, మద్యం సేవించరాదని, ఎండ వేళల్లో శరీరంపై భారం పడు శ్రమ గల పనులు చేయరాదని, నలుపు దుస్తు



## ఉపాధి హామీ పనులు సద్వినియోగం చేసుకోవాలి

**పనులను పరిశీలించిన స్టేట్ విజిలెన్స్ అధికారి: ఉష**

తుంగతుర్తి మే 2 (ప్రజా జ్యోతి) : మండల పరిధిలోని గ్రామాల్లో చేపడుతున్న ఉపాధి హామీ పనులు కూలీలు సద్వినియోగం చేసుకోవాలని స్టేట్ విజిలెన్స్ అధికారి ఉష, అడిషనల్ పీడీ శిరీష సూచించారు. గురువారం మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో కరివిరాల చెరువు లో చేపడుతున్న ఉపాధి హామీ పనులతో పాటు పని ప్రదేశంలో కల్పిస్తున్న మౌళిక వసతులపై ఆరా తీసి నీడ,నీరు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ లను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రతి ఒక్కరి ఆధార్‌కార్డును బ్యాంకు ఖాతాకు అనుసంధానం చేయాలని సూచించారు. ఎండలు పెరిగిపోవడంతో కూలీలు ఉదయం సమయంలోనే పనులు పూర్తి చేసుకొని ఇంటికి చేరుకోవాలని సూచించారు. ఉపాధి హామీ కూలీలు పని చేసే ప్రదేశాలలో అన్ని సౌకర్యాలను కల్పించాలని, ముఖ్యంగా వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరారు. వారి వెంట ఏపీవో, గ్రామ కార్యదర్శి,ఈసీ, టెక్నికల్ ఆసిస్టెంట్లు, ఫీల్డ్ ఆసిస్టెంట్లు ఉన్నారు.

## హోమ్ ఓటింగ్ ప్రక్రియ నేటి నుండి షురూ

**హోమ్ ఓటింగ్ ఓటర్ల లకు బిఎల్ వోలు సమాచారం ఇవ్వాలి..ఆర్డిఓ సూర్య నారాయణ.**



కోదాడ టౌన్ మే 2( ప్రజా జ్యోతి): నల్లగొండ పార్లమెంటు ఎన్నికల ఓటింగ్ ప్రక్రియ ఈనెల 3,4 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు కోదాడ ఆర్డిఓ సిహెచ్. సూర్యనారాయణ ఒక ప్రకటన లో తెలిపారు. 85 సంవత్సరాలు పై బడిన వృద్ధులు,40 శాతం కంటే ఎక్కువగా ఉన్న వికలాంగులు పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకున్న వారికి పోలింగ్ బృందాలు ఇళ్ల కు వెళ్లి ఓట్లు వేయిస్తారని తెలిపారు. ఉదయం ఏడు గంటల సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ బృందాలు ఆయా మండలాల్లో పోలింగ్ స్టేషన్ల క్రమంలో ఓటింగ్ ప్రక్రియ నిర్వహిస్తారని తెలిపారు. హోమ్ ఓటింగ్ ప్రక్రియ కు పోలీసులు,ఎన్నికల సిబ్బంది పోలింగ్ స్టేషన్ కేటాయించబడిన ఏజెంట్లులు సమర్థవంతంగా ఓటింగ్ ప్రక్రియను నిర్వహించుకుని కావాలని కోరారు. బిఎల్ ఓలు హోమ్ ఓటింగ్ ఓటర్ల కు ముందస్తు సమాచారం ఇవ్వాలని కోరారు. కోదాడ డివిజన్ లో హోమ్ ఓటింగ్ ఓట్లు నడిగూడెం 18, మోతే 6,చిలుకూరు 19, మునగాల 57, అనంతగిరి 4, కోదాడ 46 మొత్తం నియోజకవర్గ వ్యాప్తంగా 150 హోమ్ ఓటింగ్ ఓట్లు నమోదైనట్లు తెలిపారు.ఆయా రూట్లలో సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు

## తీన్మార్ మల్లన్న పట్టభద్రుల నామినేషన్ కార్యక్రమానికి భారీగా తరలిరావాలి

**యేకుల సురేష్**



కొండ మల్లేపల్లి మే 02 ప్రజా జ్యోతి:: నల్గొండ, వరంగల్, ఖమ్మం పట్ట భద్రుల నియోజకవర్గ ఎన్నికల నామినేషన్ కార్యక్రమం నేడు శుక్రవారం రోజు నల్గొండ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న నామినేషన్ దాఖలు చేస్తున్నారు. ఇట్టి కార్యక్రమానికి ఆయా జిల్లా మంత్రులు, శాసనసభ సభ్యులు పాల్గొంటున్నారు కావున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు స్వచ్ఛందంగా భారీగా తరలిరావలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు యేకుల సురేష్ పిలుపునిచ్చారు.



# మోడీ,రేవంత్ ఇద్దరు తోడు దొంగలే

**మాజీ మంత్రి, శాసనసభ్యుల జగదీశ్ రెడ్డి**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 02(ప్రజాజ్యోతి): మోడీ,రేవంత్ ఇద్దరు తోడు దింగెలే అని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి విమర్శించారు.పదవులను అవసరాలకోసం వాడుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ,ప్రజల మధ్యన చిచ్చు పెట్టే పార్టీ బిజెపి పార్టీ అని ప్రజల అవసరాలను ఆకలిని పక్కన పెట్టి లేని వాటిని సృష్టించి ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారు అని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.మోడీ మరియు రేవంత్ ఇద్దరు చోటే బాయ్,బడే బాయ్ వారు పెట్టుకున్న పేర్లే అని కెసిఆర్ పాలనే ప్రజల కు శ్రీరామరక్ష అని ఆయన అన్నారు.కెసిఆర్ బస్ యాత్రల తో ఈ ఇద్దరికీ భయం మొదలైందని ఈ భయం వల్లనే కెసిఆర్ బస్సు యాత్రను నిలిపివేశారని ఆయన అన్నారు.కెసిఆర్ ముఖ్యమంత్రి గా లేకపోవడం వల్లే కృష్ణ, గోదావరి జలాల్లో జరుగుతున్న అనాయం ఏంటో తెలంగాణ ప్రజలకు పూర్తిగా అర్థం అయిపోయిందని అన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సూర్యాపేట పట్టణంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఆయన కంచర్ల కృష్ణారెడ్డి గారిని అధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు.

## వివాహ విందుకు హాజరైన మైనారిటీ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ అహ్మద్



భువనగిరి,మే 2ప్రజాజ్యోతి : భువనగిరి పట్టణం లోని ఏ కే ప్యాలెస్‌లో జరిగిన ఏ1హెూటల్,అధినేత అబ్దుల్ వాజీద్, కుమారుడు అబ్దుల్ మిస్బా,వివాహ విందుకు హాజరై శుభాకాంక్షలు తెలిపిన మైనారిటీ జర్నలిస్ట్ ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ అహ్మద్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరుడి,నూతన దాంపత్య,జీవితం సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో,పిల్ల పాపలతో కలిసి నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని మనసారా దీవించడం జరిగిందని అన్నారు అలాగే జీవితం లో,ఎటువంటి ఆటుపోట్లు,ఎదురైనా ధైర్యంగా ముందుకు సాగి తమ దాంపత్య జీవితాన్ని కొనసాగించాలని అన్నారు. ఈ విందు కార్యక్రమం లో అబ్దుల్ వాజీద్,అబ్దుల్ మాజీద్ అబ్దుల్ హామీద్,ఆదిల్ తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో మహిళ మృతి



భూదాన్ పోచంపల్లి, మే 02 (ప్రజాజ్యోతి): ఎండల వేడిమికి తాళలేక అస్వస్థత చెంది ఒక మహిళ మృతి చెందిన సంఘటన భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీలోని ముక్తపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ముక్తపూర్ గ్రామానికి చెందిన కొండమడుగు లింగమ్మ (65) రోజు వారిలాగే బుధవారం రోజున ఉదయం లేచి తన రోజువారీ కూలీ పనులు చేసుకొంటూ ఎండలో సొమ్మసిల్లి పడిపోయారు. అది గమనించి స్థానికులు ఆమెను ఉస్మానియా ఆసుపత్రి తరలించారు. ఆసుపత్రి సిబ్బంది ఆమె అప్పటికే మరణించారు అని నిర్ధారణ చేశారు. వారి మృతితో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ పోషణ సరిగ్గా లేకపోవడంతో గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులను ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు. పలువురు నివాళులు అర్పించారు.

# ప్రాథమిక పశువైద్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా పశువైద్యాధికారి కుమారస్వామి

కోదాడ రూరల్ మే 02 ( ప్రజా జ్యోతి): కోదాడ మండలం ఎర్రవరం గ్రామంలో ఉన్న ప్రాథమిక పశు వైద్య కేంద్రాన్ని గురువారం నాడు జిల్లా పశువైద్యాధికారి ఏ కుమారస్వామి ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవిలో పశుపోషణ మరియు పశు యాజమాన్యంపై రైతులకు అవగాహన కలిగించాలని సూచించారు గ్రామాలలో ఉన్న నీటి తొట్టెలను వినియోగంలో ఉంచుకొని మూగజీవాల యొక్క దాహార్తిని తీర్చేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు మండలంలో ఇటీవల నిర్వహించిన గాలికుంటు టీకాల కార్యక్రమాన్ని విజయవంతంగా



పూర్తి చేసినందుకు పశువైద్య సిబ్బందిని అభినందించారు రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి పశువులకు వైద్య సేవలు అందించాలని కోరారు వేసవికాలంలో పశువులను రోడ్లపై వదిలితే ప్రమాదాలు గురై చనిపోయే అవకాశాలు ఉంటాయి అని రైతులు వేసవికాలంలో పశువులను చెట్ల నీడలో కట్టి ఉంచాలని వాటికి ఎల్లవేళలా త్రాగునీరు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని కోరారు పాడి పశువులకు వేసవికాలంలో పచ్చిమేతను సాగు చేసుకుని పాడి పశువులకు అందించి అధిక పాల ఉత్పత్తి సాధించుకోవచ్చని సూచించారుఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారి డాక్టర్ నాగేంద్రబాబు మాట్లాడుతూ మండలంలోని గ్రామాలలో వేసవిలో పాడిపశువుల సంరక్షణ %ద% యాజమాన్యంపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు



## చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తాం

భువనగిరి,మే 2 (ప్రజాజ్యోతి): భువనగిరి మండలం బోల్లేపల్లి గ్రామంలో,కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ గోదా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి గా చామల కిరణ్ కుమార్ రెడ్డి కి భారీ తీసుకొ రావడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ,అన్నారు అలాగే తెలంగాణ రాష్ట్రం లో రేవంత్ రెడ్డి హయాంలో ప్రజలకు 6గ్యారంటీ లు అమలవుతున్నాయని అన్నారు.బి ఆర్ ఎస్ కు ఓటు వేస్తే బీజేపీ కి వెళుతుందని రెండు ఒక్కటే నని అన్నారు. చామల కిరణ్ చెయ్యి గుర్తుకు ఓట్లు వేసి గెలిపించి పార్లమెంట్ కు పంపాలని ప్రధాన మంత్రి రాహుల్ గాంధీ అయ్యే వరకు విశ్రమించకూడదని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఓబిసి సెల్ మాజీ జిల్లా,అధ్యక్షులు గోదా రాహుల్ గౌడ్,బొల్లే పల్లి గౌడ సంఘం అధ్యక్షుడు గోదా సాయిల్,గౌడ్ పూసల సంఘం మండల అధ్యక్షుడు పన్నీర్ యాదగిరి,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎండి ఫకీర్ మండల కాంగ్రెస్ నాయకులు, నాయకులు,గాదె జయేందర్ పద్మశాలి సంఘం అధ్యక్షులు గంగుల సత్తయ్య రిటైర్డ్ బిఎస్ఎన్ఎల్ అధికారి ననంచెర్ల బిక్షపతి మాజీ వార్డ్ మెంబర్,గడ్డం అంజయ్య మాజీ వార్డ్ మెంబర్,గోద శ్రవణ్ కుమార్ మైనార్టీ,మండల వైస్ ప్రెసిడెంట్ శానూర్ బాబా గోద సత్యరాజ్ మండల కాంగ్రెస్,నాయకులు గడ్డమీద స్వామి గౌడ మాజీ సింగిల్ విండో డైరెక్టర టింగిరీకరి బాలాజీ ఓబిసిసిల్ జిల్లా జాయింట్,కోఆర్డినేటర్ గోదా శివకుమార్ ఐఎన్టీయూసీ జిల్లా నాయకులు గోదా శేఖర్ ఎన్ ఎస్ యు ఐ నాయకులు గోదా భరత్ మట్ట సుశాంత్ గోదా మల్లేష్ మల్లారపు హర్షిక్ చింటూ యశ్వంత్ గుమ్మడి ఆంజనేయులు కనుకుంట్ల రైల్వే బిక్షపతి గడ్డం ఇస్తారి బింగి బాలయ్య గౌడ గంగుల ధనంజయ తదితరులు పాల్గొన్నారు.

## అదనపు బి.యు లకు ఎఫ్.ఎల్.సి. నిర్వహణ

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావ్**



జిల్లాకు చేరుకున్న అదనపు బి.యు లను ఈవీఎం గోదాం లో ఎఫ్.ఎల్.సి చేపట్టామని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు.గురువారం కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఈవీఎం గోదాం లో చేపట్టిన ఎఫ్.ఎల్.సి నిర్వహణను యస్.పి రాహుల్ హెగ్డే,అదనపు కలెక్టర్లు సి.హెచ్. ప్రియాంక,బి.ఎస్.లత లతో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నల్గొండ,భువనగిరి పార్లమెంట్ నియోజక వర్గాలలో పోటీ అభ్యర్థులు ఎక్కువగా ఉన్నందున ఎన్నికల సంఘం అదేశాలమేరకు జిల్లాకు 1200 అదనవు బి.యు లను తెప్పించి 12 మంది ఈ. సి. ఐ. ఎల్ ఇంజనీర్ల తో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మొదటి రోజు ఎఫ్.ఎల్.సి చేపట్టడం జరిగిందని తదుపరి ర్యాండమైజేషన్ అలాగే సెగ్రిగేషన్ తదుపరి నియోజక వర్గాలకు పంపించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ లు సూర్యాపేట వేణు వేణుమాధవ్,కోదాడ సూర్యనారాయణ,హుజూర్ నగర్ శ్రీనివాస్,బి.ఆర్.ఎస్. పార్టీ నుండి సవరాల సత్యనారాయణ, బి.జే.పి. నుండి అబిడ్, బి.యస్.పి. నుండి స్టాలిన్ లు ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస రాజు,ఏ.ఓ సూదర్శన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేని ప్రైవేటు వైద్యశాలలపై డిఎంహెచ్ ఓ కొరడా

**కోదాడ లో ప్రై వేట్ హాస్పిటల్ సీజ్**
**అనుమతులు లేని వైద్య శాల ను సీజ్ చేస్తాం...డిఎంహెచ్ఓ డాక్టర్ కోటచలం**



కోదాడ టౌన్ మే 02( ప్రజా జ్యోతి): అనుమతులు లేని వైద్య శాల ను సీజ్ చేస్తామని సూర్యాపేట జిల్లా డిఎంహెచ్ఓ డాక్టర్ కోటా చలం అన్నారు. గురువారం కోదాడ పట్టణంలో పలు ప్రైవేట్ ఆస్పత్రుల్లో అధికారుల బృందంతో ఆయన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య శాల ఏర్పాటు కు నిర్వహణకు అనుమతులు తీసుకోవాలన్నారు. అనుమతులు లేని ఆసుపత్రులను సీజ్ చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఆస్పత్రి రికార్డులు పరిశీలించి పూర్తి స్థాయి అర్హత పత్రాలు సమర్పించేంత వరకు ఆసుపత్రిని మూసి వేయనున్నట్లు తెలియజేశారు. వైద్యులు తమ అర్హతలను , రిజిస్ట్రేషన్ నెంబర్లను విధిగా ప్రదర్శించాలని , తప్పుడు ధ్రువ పత్రాలు, అర్హత పత్రాలు సమర్పిస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎప్పటికప్పుడు వ్యాధులను నిర్ధారించి ప్రభుత్వ వెబ్సైట్లో ఆన్లైన్ చేయాలని , దీనికి సంబంధించి ఇటీవల శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు . తనిఖీలు నిర్వహించిన అధికారుల బృందంలో డాక్టర్ నిరంజన్, డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, అంజయ్య తదితరులు ఉన్నారు.

# బిజెపి, బీఆర్ఎస్‌లను ఓడిద్దాం

**కాంగ్రెసును గెలిపిద్దాం- తెలంగాణ జన సమితి**



కొండ మల్లేపల్లి మే 02 ప్రజా జ్యోతి: బిజెపి, బి.ఆర్.ఎస్ లను ఓడించి ప్రజా ఆస్తులను ప్రజాస్వామ్యాన్ని కాపాడుతానని ఉపాధి కల్పనకు చర్యలు తీసుకుంటానని వాగ్దానం చేసిన ఇండియా కూటమికి చెందిన కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి గెలిపిద్దాం అని తెలంగాణ జన సమితి దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు కర్ణకంటి కిరణ్ ఓటర్లకు విజ్ఞప్తి చేసినారు. ఈ సందర్భంగా ఇండియా కూటమిని బలపరుద్దాం - కాంగ్రెస్ ను గెలిపిద్దాం అనే కరపత్రమును ఆవిష్కరించినారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ బి జె పి 2014 ఎన్నికలలో 100 స్మార్ట్ సిటీలు కట్టించి ఆ స్మార్ట్ సిటీలలో 100 ఫ్యాక్టరీలు పెట్టించి సంవత్సరానికి రెండు కోట్ల యువకులకు ఉద్యోగాలు ఇస్తానని మోడీ గారు అన్నారు. 2024 వచ్చేసరికి అవన్నీ పక్కన పెట్టి మన పిల్లల పుస్తకాల 18 శాతం జీఎస్టీ పన్ను వసూలు చేస్తూ చివరికి మనం తినే బియ్యం ,పప్పు ధాన్యాలపై , జీఎస్టీ పన్ను వసూలు చేసి ప్రజలను దివాలా తీసిన మోడీ ఆర్థిక నిర్వహణ వైఫల్యం చెందారు. తాము అధికారులకు వస్తే అవినీతి అంతముందించి విదేశాల్లో ఉన్న అక్రమ దానాన్ని దేశానికి తెచ్చి ప్రతి పౌరుని ఖాతాలో 15 లక్షల రూపాయలు చొప్పున జమచేసి ఆర్థికంగా పరిపుష్టత చేకూరుస్తానని గొప్పగా చెప్పారు కానీ పైసా కూడా జమ కాలేదు అన్నారు.రాష్ట్ర విభజన చట్టంలోని ఏ ఒక్క హామీని బిజెపి అమలు చేయలేదు. కృష్ణ జలాలలో తెలంగాణకు న్యాయంగా దక్కాల్సిన వాటాను దక్కకుండా చేస్తూ తెలంగాణ రైతులకు తీవ్రమైన నష్టం కలగజేశారు. మరోవైపు తెలంగాణ చరిత్రను వక్రీకరించి ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ లబ్ధి పొందాలని చూస్తున్నారు కేసీఆర్ ఎన్నో అడ్డదారులు తొక్కి విచ్చలవిడిగా డబ్బులు కుమ్మరిచ్చి కొన్ని సీట్లు సంపాదించి కేంద్ర ప్రభుత్వంతో బేరాలు ఆడి తమ గత 10 సంవత్సరాల్లో లో చేసిన అక్రమాల నుండి కుంభకోణాల నుండి రక్షణ పొందడానికి ప్రయత్నిస్తున్నారు బిఆర్ఎస్ గెలుపు తెలంగాణకు ఏ విధంగా ఉపయోగపడలేదు. మోడీ గారి ప్రభుత్వం రైతు రుణమాఫీ చేయలే కానీ కార్పొరేట్ల సంస్థలకు మాత్రం 25 లక్షల కోట్ల రూపాయల రుణం మాఫీ చేశారు. బీసీ ని అని చెప్పుకునే ప్రధాన మంత్రి బీసీ కులగణన ఎందుకు చేపట్టడం లేదు మరియు బీసీ లకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఎందుకు కల్పించటం లేదో సమాధానం చెప్పాలి అని డిమాండ్ చేశారు. 2014లో 5.4% గా ఉన్న నిరుద్యోగం 20 23 డిసెంబర్ నాటికి 8.7% పెరిగింది.కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పది లక్షల ఉద్యోగ ఖాళీలు ఇప్పటివరకు భర్తీ చేయలేదు ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణతో మరిన్ని ఉద్యోగాలు పోయాయి.దేశంలో డిగ్రీ పీజీ చదివిన ప్రతి ముగ్గురిలో ఒకరు ఉద్యోగం లేక ఖాళీగా ఉన్నారు. భావితరాలకు బ్రతుకు భరోసానిచ్చే భారత రాజ్యాంగ విలువలను కాపాడే ప్రజాస్వామ్యానికి జీవం పోసే రాజకీయాలను తెస్తున్న ఇండియా కూటమి గెలుపు ఇవాళ అందరికీ అవసరం. అందుకే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం అని విజ్ఞప్తి చేసినారు.ఈ కార్యక్రమంలో జంగిటి సత్యనారాయణ, సిద్దు , వెంకటయ్య, హేము నాయక్ , ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతంలో బూత్ కమిటీల పాత్ర కీలకం

**కిరణ్ కుమార్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి**
**దేవలమ్మ నాగారంలో బూత్ కమిటీల ఎన్నిక**
**సిద్దిపేట శేఖర్ రెడ్డి**





చౌటుప్పల్ మే 2( ప్రజా జ్యోతి ) పార్టీ బలోపేతం లో బూత్ కమిటీల పాత్ర కీలకం మని దేవలమ్మ నాగారం ఎన్నికల ఇంచార్జ్ సిద్దిపేట శేఖర్ రెడ్డి అన్నారు. గురువారం దేవలమ్మ నాగారంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జక్క సుధాకర్ రెడ్డి అధ్యక్షతన ముఖ్య కార్యకర్త సమావేశం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిద్దిపేట శేఖర్ రెడ్డి, ఎంపీటీసీ సురుగు రాజమ్మ హాజరైనారు. అనంతరం సిద్దిపేట శేఖర్ రెడ్డి సమక్షంలో బూత్ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.బూత్ అధ్యక్షులుగా సురుగు మల్లేష్.పందుల నగేష్,పన్నాల రాజు రెడ్డి.జహంగీర్, హాజరత్ లను ఎన్నికైన్నారు.అనంతరం అధ్యక్షుడు జక్క సుధాకర్ రెడ్డి సిద్దిపేట శేఖర్ రెడ్డి ని శాలువా కప్పి సన్మానించారు.

ఈ సందర్భంగా సిద్దిపేట శేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో బూత్ కమిటీ సభ్యుల పాత్ర కీలకమని అన్నారు. బూత్ స్థాయిలో పార్టీ కార్యకర్తలు చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు .అనంతరం గ్రామ శాఖ అధ్యక్షుడు జక్క సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ తోనే పేద మధ్యతరగతి ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయి అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తానన్నారు.

ఈ కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షుడు జక్క సుధాకర్ రెడ్డి,కొండ గణేష్,వడ్డేపల్లి బుచ్చయ్య, పందుల నాగేష్,సురుగు శ్రీనివాస్ గౌడ్, వరకాంతం జంగారెడ్డి, మాల్యాపురం నరసింహ, బొమ్మ మైసయ్య,జక్క యది రెడ్డి,చీమర్ల లింగ స్వామి, బొమ్మ రాములు, దోనూరు వెంకట్ రామ్ రెడ్డి,అత్తపురం వెంకట్ రెడ్డి, ఆదిమూలం శ్రీనివాస్, ఉదరి రమేష్,సూర్కంటి మోహన్ రెడ్డి, చింతల గణేష్,మెరుగు సాయి,బిట్టు రాము,బొమ్మ సాలయ్య,చీమకండ్ల సాయి,కానుగు సత్తయ్య, సిలువేరు లింగస్వామి, బొమ్మ బిక్షం, కానుగు యాదయ్య,పినింటి నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 9 నుంచి ఇస్తానన్న ఆరు గ్యారంటీ లు... ఎటూ పోయాయి

**డిసెంబర్ 9న రెండు లక్షల రుణమాఫీ ఏమైంది. రైతుబంధు 15 వేలు ఎటూ పోయే. కాంగ్రెస్ పార్టీ మోసపు మాటలనూ ప్రజల్లోకి తీసుకెళ్లాలి.**





కోదాడ టౌన్ మే 02 ( ప్రజా జ్యోతి): పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణా రెడ్డి ఎన్నికల ప్రచారంను ఈనెల 4న నిర్వహించడం జరుగుతుంది అని బిఆర్ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గ ఇన్చార్జ్ , మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్,పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జి కటికం సత్తయ్య గౌడ్ తెలిపారు. గురువారం కోదాడ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన కోదాడ పట్టణ, కోదాడ మండల ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ..పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయం అని వారు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై పూర్తి వ్యతిరేకత ఉంది అని అన్నారు.ఈనెల 04న జరిగే రోడ్డు షోలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.బిఆరెస్ పార్టీ గెలిస్తేనే ప్రజలకు ఉపయోగం. అందరం కంకణం కట్టుకుని కెసిఆర్ ని నిలబెట్టుకుందాం. బిఆరెస్ నూ గెలిపించుకుందాం వారు పిలుపునిచ్చారు.అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ప్రజల్లోకి వెళ్ళాలి అని అన్నారు.వాస్తవానికి పొలాలు ఎండి రైతులు ఇబ్బందులు పడుతుంటే అవి పట్టడం లేదు అని అన్నారు.ప్రజలకుచ్చిన హామీల నుంచి తప్పించుకునేందుకు ఇలాంటి వార్తల డ్రామాలు మొదలుపెట్టారు.ప్రతిపక్షంలో ఉన్నాం... కాబట్టి మనమే దైర్యం చెప్పేందుకు ముందుకు కదిలాం అని తెలిపారు.ఎండిన పొలాలకు 25 వేల చొప్పున పరిహారం ఇవ్వాలి అని డిమాండ్ చేశారు.రుణమాఫీ చేయకపోవడం వాళ్ళ రైతులకు కొత్తగా రుణాలు దొరకడం లేదు అని అన్నారు.500/ బోనస్ కూడా ఇవ్వడం లేదు అని తెలిపారు.60 ఎండ్ల దుర్మార్గం పాలన చేస్తే ఫ్లోరోసిస్ అవతరించింది.. కేసీఆర్ ఫ్లోరైడ్ ను పారదోలారు అని ఆయన అన్నారు.ఆనాడు నల్లగొండ లో 3



# నాంపల్లిలో చలివేంద్ర కేంద్రం ప్రారంభం

నాంపల్లి, మే ,02(ప్రజాజ్యోతి):మండల కేంద్రంలోని అంగడి బజార్ సెంటర్లో వేణుగోపాల స్వామి దేవాలయం వద్ద గురువారం చలివేంద్ర కేంద్రం ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు ) యూనియన్ అధ్యక్షుడు నాంపల్లి శంకర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి పాల్గొని మాట్లాడారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని యూనియన్ కమిటీకి ప్రత్యేక అభినందనలు తెలిపారు. చలివేంద్రం కేంద్రం ప్రజలు సభ్యునియోగపరచు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కోట్ల శేఖర్, నరసింహ, అశోక్, లింగస్వామి,స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

# మచ్చలేని మనిషి జహంగీర్‌ను పార్లమెంటుకు పంపిద్దాం

**సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎంఏ ఇక్బాల్**

**ఇంటింటి ప్రచారం చేస్తున్న సిపిఎం నాయకులు**



ఆలేరు, మే 02, (ప్రజాజ్యోతి): మచ్చలేని మనిషి జహంగీర్ ను అత్యధిక మెజార్టీతో పార్ల మెంటుకు పంపిద్దామని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎం ఏ ఇక్బాల్, సిఐటియు నాయకుడు మొరిగాడి రమేష్ లు అన్నారు. గురువారం రోజు సిపిఎం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ కి ఓట్లు వేసి గెలిపించాలని ఆలేరు పట్టణంలోని చింతల్ బస్తి, శివాలయం వీధిల్లో సిపిఎం నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా ప్రజల కోసం పనిచేస్తూ కార్మిక కర్షక పేదల కోసం ఎన్నో పోరాటాలను ముందుండి నడిపిన మచ్చలేని మనిషి ఎండి జహంగీర్ కి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి పార్లమెంటు సభ్యులుగా గెలిపించుకోవాలని అన్నారు. భువనగిరి ప్రాంతం నుండి చట్ట సభలకు ప్రాతినిధ్యం వహించిన మహామహులు రావి నారాయణ ఒడ్డి, ఆరుట్ల కమలాదేవి, ఏసి రెడ్డి నరసింహారెడ్డి లాంటి అమరులకు నివాళులు అర్పించినట్టు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఘనగాని మల్లేష్, వడ్డేమాన్ బాలరాజు, బోడ హనుమంతు, బోనగిరి గణేష్, కూరెళ్ళ రవి, మోరిగాడి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకై మాజీ సర్పంచ్ ఆకవరం ప్రచారం

**జంగాల కాలనీలో ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్న ఆకవరం మోహన్ రావు.**

ఆలేరు మే02,(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా భువనగిరి పార్లమెంటు స్థానానికి పోటీ చేస్తున్న చామల కిరణ్ కుమార్ రెడ్డికి తప్పకుండా ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తూ ఆలేరు మాజీ సర్పంచ్ ఆకవరం మోహన్ రావు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గురువారం ఆలేరు పట్టణంలోని బుడిగ జంగాల కాలనీ, ఆదర్శనగర్, సుభాష్ నగర్ కాలనీలలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ గుర్తు హస్తం గుర్తుకు తప్పకుండా ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ సర్పంచులు సందుల సురేష్, భాస్కర్, మత్తయ్య, మార్క్, చాగంటి కృష్ణ, సలీం తదితరులు ఉన్నారు.



## చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

**ఎండీ మజహర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు**





భువనగిరి,మే 2(ప్రజా జ్యోతి): భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి గా చామల కిరణ్ కుమార్ రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎండీ మజహర్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ మతోన్మాద బీజేపీ ని ఓడించి,తెలంగాణ రాష్ట్రం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారద్యమంలో 6గ్యారంటీలను అమలు చేస్తున్న కాంగ్రెస్ ను గెలిపించాలని కోరారు.అలాగే ముస్లిం మైనారిటీ లకు 4%రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీ కే దక్కుతుందని అన్నారు.అదే విధంగా మతోన్మాద బీజేపీ ఎస్సి ఎస్టీ బీసీ మైనారిటీ ల రిజర్వేషన్ తొలగిస్తామని బాహటంగా చెబుతుందని అటువంటి బీజేపీ ని బొందపెట్టి చామల ను భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు.ఈ ప్రచార కార్యక్రమం లో 31వ వార్డు కౌన్సిలర్ బానోత్ వెంకట్ నాయక్,సీనియర్ నాయకులు ఆబెద్ అలీ.మహిళా నాయకులు లక్ష్మి బాయి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాముల కళ్యాణం



యాదాద్రి(వలిగొండ)మే 02(ప్రజాజ్యోతి న్యూస్): మండల పరిధిలోని లింగరాజుపల్లి గ్రామంలో సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ చైర్మన్ గంధమల్ల నరసింహ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఆవరణలో వందలాదిమంది భక్తుల సమక్షంలో వేద పండితులు లక్ష్మీనారాయణ శాస్త్రి నేతృత్వంలో వేదమంత్రోచ్చారణాల నడుమ అంగరంగ వైభవంగా కళ్యాణం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను స్వామి స్వామివారికి అందజేశారు. అనంతరం భక్తులకు అన్నదాన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు బొడ్డుపల్లి ఉమా కృష్ణ, బొడిగె మైసయ్య, గౌడ సంఘం అధ్యక్షులు గంధమల్ల గోపాల్, బొడిగే నరసింహ, బొడిగె లింగస్వామి, గంధమల్ల బ్రహ్మయ్య, ఎర్ర మహేష్, కొత్తపల్లి దశరథ, బొడిగె రాజు, బాలగోని నరసింహ, ఎర్ర కుమార్, పులి కృష్ణ, బొడ్డుపల్లి వెంకటేష్, మహేష్, గంధమల్ల బాలయ్య, గ్రామస్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

**దోనూరి వెంకట్ రామ్ రెడ్డి**

చౌటుప్పల్ మే 2 ( ప్రజా జ్యోతి ) భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దోనూరి వెంకట్ రామ్ రెడ్డి అన్నారు. గురువారం దేవలమ్మ నాగారంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు కోరుకున్న ప్రజాపాలన ఏర్పడిందని, అన్ని వర్గాల ప్రజల లబ్ధి చేకూర్చేందుకు సీఎం రేవంతరెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేస్తూ గడప గడపకు తిరిగుతూ కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపు కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జక్క సుధాకర్ రెడ్డి, పందుల నగేష్, కొండ గణేష్ బొమ్మ రాములు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

**బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేశ్వర్లు**

**జోరుగా కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం**





భూదాన్ పోచంపల్లి ,మే 02 (ప్రజాజ్యోతి): కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేశ్వర్లు కోరారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని మాధవ నగర్ పద్మావతి కాలనీ రాజీవ్ నగర్ కాలనీలో పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ మతోన్మాద బీజేపీని ఓడించి, తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారద్యమంలో 6గ్యారంటీలను అమలు చేస్తున్న కాంగ్రెస్ ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్ జిల్లా నాయకులు తడక రమేష్ రాజీవ్ పంచాయతీ రాజ్ సంఘటన జిల్లా కోఆర్డినేటర్ గునిగంటి రమేష్ గౌడ్ భారత వాసుదేవ్ మోటే రాజు కొయ్యడ శ్రీనివాస్ కట్కూరి పాండురంగం గునిగంటి వెంకటేష్ కుక్క కుమార్ సంజీవ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా ఎన్నికలు నిర్వహించాలి

**పివో, ఏపీఓలకు శిక్షణ కార్యక్రమంలో డిఆర్ఓ రాజ్యలక్ష్మి**




మిర్యాలగూడ, మే02, ( ప్రజా జ్యోతి ): పార్లమెంట్ ఎన్నికలు-2024ను నిబంధనలకు అనుగుణం గా పగడ్బందీగా నిర్వహించాలని నల్లగొండ జిల్లా రెవిన్యూ ఆధికారి రాజ్యలక్ష్మి కోరారు. గురువారం మిర్యాలగూడ పట్టణం కెఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పోలింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్లకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల విధుల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పలు సూచనలు చేశారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖాధికారి నాగిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహిం చాలని అన్నారు. శిక్షణను ప్రతి ఒక్క అధికారి మనసు పెట్టి గుర్తుంచుకోవాలని ఆర్డీఓ జి. శ్రీనివాస్ రావు అన్నారు. ఈ నెల 3న నిర్వహించనున్న ఓటర్ ఫెసిలిటీయేషన్ సెంటర్‌ను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్లు ఎన్.హరిబాబు, శ్రీనివాస శర్మ, సురేష్, డిఎఓ లక్ష్మి, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ కల్పన, ఎస్ఎ జానిషరీఫ్, ఎంఇఓ ఎం. బాలాజీనాయక్, ట్రైనర్ గుడిపాటి కోటయ్యలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలకు వేసవి సెలవులు ఇవ్వాలి

**తెలంగాణ వికాస్ సమితి జిల్లా అధ్యక్షులు బిట్టు నాగేశ్వరరావు**



పెన్ పహాడ్ ప్రతినిధి మే 2(ప్రజా జ్యోతి): అంగన్వాడి కేంద్రాలకు వేసవి సెలవులు ఇవ్వాలని సూర్యాపేట జిల్లా తెలంగాణ వికాస్ సమితి అధ్యక్షులు బిట్టు నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో ఎప్పుడు లేని విదంగా రాష్ట్ర మొత్తం భగ భగ మండే ఎండలతో నిప్పుల కొలిమిలా వుంటే 3-5 సంవత్సరాల పిల్లలతో అంగన్వాడీ బడులను నడపటం ఎలా సాధ్యం అవుతుందో ప్రభుత్వం ఒక్కసారి అలోచించి వెంటనే అంగన్వాడీ బడులకు కూడా వేసవి సెలవులు ఇవ్వాలని గురువారం ఆయన అన్నారు రాష్ట్రము మొత్తం కనీ, వినీ ఎరగని విదంగా 46-47 డిగ్రీల ఎండలతో పెద్ద వాళ్ళు కూడా బయటికి రాలేని పరిస్థితి నెలకొని, ఎండలకు ప్రజలు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని భయం భయం గా గడుపుతున్నారని,1 వ తరగతి నుండి యూనివర్సిటీ విద్యార్థుల వరకు సెలవులు ఇచ్చిన ప్రభుత్వం పసి గుడ్డు లాంటి చిన్న పిల్లలు 3-5 సంవత్సరాల పిల్లలు మాత్రమే వచ్చే అంగన్వాడీ లకు వేసవి సెలవులు ఇవ్వక పోవడం విచారకరమని ఆయన అన్నారు.

ప్రభుత్వ అధికారులు ప్రభుత్వం ఇప్పటికైనా చిన్న పిల్లలను దృష్టిలో ఉంచుకొని వెంటనే వేసవి సెలవులు ఇస్తున్నట్లుగా వెంటనే ప్రకటించాలని ఆయన అధికారులను కోరారు. ప్రీ స్కూల్ పిల్లలకు, గర్భిణీ - బాలింతలకు ఈ నెలకు సరి పోను ఇంటికే టి హెచ్ ఆర్ ఇవ్వడం మంచిదని, ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేసి ఎవ్వరికి ఇబ్బంది జరగకుండా వేసవి సెలవులు ఇస్తున్నట్లుగా ఆదేశాలు జారీ చేయాలని ఆయన కోరారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి "ఉపాధి హామీ" పనులు కల్పించాలి

**డి ఆర్ డి ఓ నాగిరెడ్డి**



మిర్యాలగూడ, మే 02,( ప్రజా జ్యోతి ): ప్రతి ఆవాసంలో 150 మంది జాబ్ కార్డుదారులకు మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి కల్పించాలని నల్లగొండ జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖాధికారి నాగిరెడ్డి కోరారు. గురువారం మిర్యాలగూడ మండల పరిషత్ కార్యాలయ సమావేశం హాలులో జరిగిన ఉపాధి హామీ పథకం అధికారులు, సిబ్బంది సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన దినసరి వేతనం రూ.300లు గరిష్ఠంగా రూ.250లు తగ్గకుండా,కనీస వేతనం సంవత్సరానికి రూ.30,000లు వచ్చేలా ఫీల్డ్ అసిస్టెంట్లు పనులు చేయించాలని కోరారు. కాల్వలు,చెరువుల పూడికలు తీసే పనులు చేయించాలని కోరారు. ప్రతి నెలాఖరులో గ్రామసభ నిర్వహించి పనులపై చర్చించాలన్నారు. రూ200ల లోపు పనులు జరిగితే సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్ విధుల నుండిడిఆర్డీఓ తొలగిస్తారని, ఎపిఓ, పి ఓలను కమీషనర్ తొలగిస్తారని అన్నారు. పని చేసే ప్రాంతంలో కనీస సౌకర్యాలు కల్పించాలని ఉదయం 6 గంటలకే పనులకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా హరితహారం కింద వేసిన నర్సరీలలో 5,500 మొక్కలు ఉండాలని, ఎండిపోకుండా తరచు మొక్కలకు నీరందించాలని కోరారు. ఎండిపోయిన మొక్కల స్థానంలో విత్తనాలు వేసి మొక్కలు పెంచాలని కోరారు. సమావేశంలో మిర్యాలగూడ, అడవిదేవులపల్లి మండలాల ఎంపిడిఓలు ఎం.శేషగిరిశర్మ, పి. కరుణాకర్ రావు, ఎంపీఓ పద్మ, ఉపాధి హామీ పథకం ఎపిఓ కళావతి, ఈసీ రేణుకలున్నారు.

## బిజెపి గెలుపుకై ఇంటింటి ప్రచారం

భూదాన్ పోచంపల్లి, మే 02 (ప్రజాజ్యోతి): మండలంలోని జూలూరు గ్రామంలో బిజెపి పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోసం బీజేపీ నాయకులు ఇంటిటా ప్రచార కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు కమలం పువ్వుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం మండల అధ్యక్షులు గుండ్ల రాజు యాదవ్, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ జిల్లా నాయకులు పల్లెక్కడి బసవయ్య మండల ప్రధాన కార్యదర్శి బైరు వెంకటేష్ గౌడ్ మండల కోశాధికారి సీత లక్ష్మణ్ పాల్గొన్నారు.



# కెసిఆర్‌ను వదులుకోని తప్పు చేశాం

**ప్రజల నుండి బి ఆర్ యస్ కు అనుహ్య స్పందన**

**మండల అధ్యక్షులు దొంగరి యుగంధర్**



పెన్ పహాడ్ ప్రతినిధి మే 2 (ప్రజా జ్యోతి): కె సి ఆర్ ను వదులుకొని తప్పు చేశామనే భావన లో ప్రజలు ఉన్నారని లోక్ సభ ఎన్నికల్లో నల్లగొండ ఎంపీ స్థానాన్ని కంచర్ల కృష్ణారెడ్డి భారీ మెజార్టీతో గెలవబోతున్నారని పెన్ పహాడ్ బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దొంగరి యుగేందర్ అన్నారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని పొట్లపాడు, అన్నారం బ్రిడ్జి, గ్రామాల్లో గురువారం ఇంటింటి ప్రచారంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ నెమ్మది బిక్షం మాట్లాడుతూ నల్లగొండ లోక్ సభ బారాస అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. బారాస ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పెన్ పహాడ్ మండలంలో మారుమూల గ్రామాలకు ప్రాంతాలకు తాగునీరు సాగునీరు అందించామని నేటి పాలకులు సాగునీరు తాగునీరు అందించడంలో పూర్తిగా విఫలమైనారని అన్నారు. రాష్ట్రం ఏర్పాటు కొరకు తాగునీటి సమస్య పరిష్కారం కోసం ఎన్నో ఉద్యమాలు త్యాగాలు చేసిన చరిత్ర భారత రాష్ట్ర సమితికి ఉన్నదని వారు అన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త కంకణబద్ధులై బారాస పార్టీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపు కొరకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ నాతాల జానకి రామ్ రెడ్డి, మాజీ సర్పంచ్ రామినేని పుష్పావతి కృష్ణయ్య , ఎంపిటిసి మేకపోతుల సైదమ్మ సీతారాములు ,తూ ముల ఇంద్రసేనారావు, ఎగ్గడి మురళి, మనోహర్, కొండా జానకి రాములు, మామిడి నాగయ్య, పొదిల నాగార్జున, గుగ్గిళ్ళ సోమయ్య,పుట్ట శ్రావణ్ కుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు హిమాకర్ రెడ్డి , గంగారపు సైదులు, మల్లికార్జున్, గంగారపు శ్రీను, సతీష్, సోషల్ మీడియా రవి యాదవ్, మాజీ సర్పంచులు మీసాల రమణ దేవయ్య ,లచ్చయ్య, గ్రామ శాఖ మీసాల లింగయ్య, ముదిగొండ వీరస్వామి, మేకల అంతయ్య, గరిని రవి, పృథ్వి, బిక్షం, గంగారపు శ్రీను, సతీష్, సోషల్ మీడియా రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి, బీఆర్ఎస్‌కు వచ్చే సీట్లు గుండు సున్నా

**పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం**

**మోతె మండలానికి లిఫ్ట్ మంజూరు చేస్తా.**

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**





మోతె మే 2( ప్రజా జ్యోతి ): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మోతె మండలంలో కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి మీటింగ్ లో పాల్గొని నాయకులకి, కార్యకర్తలకి దిశా నిర్దేశం చేశారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి .మాట్లాడుతూ ఉత్తమ్ కుమార్ రెడ్డిగా నేను పద్మావతీగా ఆమె ఈ జన్మంతా రుణపడి మీకు సేవ చేసుకుంటూ ఉంటామని .మోతె మండలంలో లిఫ్ట్ వేపిస్తానని ఉత్తమ్ పద్మావతి రెడ్డి కంటే ఎక్కువ మెజారిటీ మోతె మండలం నుండి ఎంపీ అభ్యర్థి రఘువీరారెడ్డిని గెలిపించి పార్లమెంట్ కు పంపాలని..బీజేపీ, బిఆర్ఎస్ కి ఓటు వేస్తే చెత్త బుట్టలో వేసినట్లేనని.ఇంకా 10 రోజుల సమయం ఉంది మాఎన్నికల్లో ఎలా కష్టపడి పని చేసారో ఈ పార్లమెంట్ ఎన్నికలకు కూడా అలాగే పని చేయాలని కార్యకర్తలను కోరారు...ఎంపీ ఎన్నికల అనంతరం అర్హులైన వారికి రేషన్ కార్డులు, ఇండ్లు మంజూరు చేస్తామని మీరు కష్టపడి భారీ మెజారిటీ ఇవ్వండి.. కంటికి రెప్పలా కాపాడుకుంటామని .మీ బిడ్డ కుందూరు రఘువీర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కుందురు రఘువీర్ రెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, ,జిల్లా నాయకులు పందిరి నాగిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి, ఎంపిపి ఆశ శ్రీకాంత్ రెడ్డి,జడ్పిటిసి పుల్లారావు, నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్, ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, వెంకటరెడ్డి, మాతృనాయక్,సర్పంచులు ఎంపీటీసీలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

# జర్నలిస్టుల సంక్షేమం టియూ డబ్ల్యూ ధ్యేయం

**అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ళ స్థలాలు, చిన్న పత్రికల జర్నలిస్టుల సమ స్యలపై పోరాటం**

**యూనియన్ అనుబంధంగా చిన్న, మధ్యతరహా నూతన కమిటి ప్రకటన**

**టియూడబ్ల్యూ జిల్లా అధ్యక్షుడు గుండగోని జయ శంకర్ గౌడ్**



నల్లగొండ మే 02(ప్రజాజ్యోతి): నల్లగొండ జిల్లాలోని ప్రతి ఒక్క జర్నలిస్టు సంక్షేమమే ధ్యేయంగా టి యు డబ్ల్యూ జే 143 ముందుకు సాగుతుందని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్షుడు గు%శీ%డగోని జయ శంకర్ గౌడ్ పేర్కొన్నారు. జిల్లా వ్యా ప్తంగా అన్ని నియోజకవర్గాల్లో అర్హు లైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అం దే విధంగా ప్రభుత్వం, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారం తో ఆయా నియోజకవర్గాల శాసన సభ్యుల సమన్వయంతో కలిసి కృషి చేయడం జరుగుతుందని వివరించారు.గురువారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని యూని యన్ కార్యా లయంలో టి యు డబ్ల్యు జే 143 అనుబంధ చిన్న మధ్య తర హా పత్రికలు, ఆన్ లైన్ మీడియా నూతన కమిటీ ని ప్రకటించిన అ నంతరం ఆయన మాట్లాడారు. చిన్న, మధ్యతరహా పత్రికల జర్నలి స్టుల సమస్యలు ప్రధానంగా ప్రభు త్వం దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనం త త్వరితగతిన పరిష్కారానికి నో చుకునే విధంగా నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రధానం గా చిన్న పత్రికలు స్థాపించుకుని సొంత కాళ్లపై నిలబడి జీవనం సాగిస్తూ అర్హులైన జర్నలిస్టులకు అందరికి ఇళ్ళ స్థలాల లబ్ది చేకూరే విధంగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశామని తెలిపారు. లోక్ సభ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న %శీ%దున ఎన్నికల తర్వాతే యూని యాన్ నాయకత్వం సదరు కార్యా చరణను ముందుకు తీసుకెళ్లి ఇళ్ళ స్థలాల కోసం కృషి చేయడం జరు గుతుందని వివరించారు. చిన్న మధ్య తరహా పత్రికలు ఆన్లైన్ మీడి యా నూతన జిల్లా కమిటీ ఏర్పాటు చేసుకున్నందున ఇళ్ల స్థలాల సాధ నలో మీ పాత్ర కూడా నిర్మాణాత్మ కంగా ఉండాలని ఆయన నూతన కమిటీ సభ్యులను కోరారు. నూతన కమిటీ సభ్యులు త్వరలో మొదటి కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని ఒక సంఘటిత సహృ ద్భావ వాతావరణంలో ఎటువంటి అరమరికలు లేకుండా ప్రతి ఒక్కరు సోదర భావంతో మెలగాలని సూ చించారు. అనంతరం సమావేశంలో పాల్గొన్న నూతన కమిటీ సభ్యులు అందరూ పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుని ముగించారు. ఈ సమావేశంలో టి యు డబ్ల్యూ జే 143 రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ మామి డి దుర్గాప్రసాద్, యూనియన్ నల్లగొండ నియోజకవర్గ కమిటీ కార్యదర్శి దండంపల్లి రవి కుమార్ గౌడ్, ఉపాధ్యక్షుడు సైదులు, ముచ ర్ల శ్రీనివాస్ గౌడ్ తదితరుల పాల్గొ న్నారు.

**నూతన జిల్లా కమిటీ**

గౌరవ అధ్యక్షునిగా పి.నరహరి, ముఖ్య సలహాదారునిగా అంజయ్య, అధ్య క్షునిగా పి.నవీన్ కుమార్, ఉపా ధ్యక్షులుగా ఏ ఎన్ చారి, మన్నె శోబన్ బాబు, ప్రధాన కార్యదర్శిగా వి.రాజు, కార్యదర్శిగా ఉమా మహే శ్వర్, మహేష్, జె.నాగ రాజు, కె.హరి, జాని, మధు కోశాధి కారిగా ఇ. సందీప్, ప్రచార కార్యద ర్శిగా నరేష్, సాంస్కృతిక కార్యదర్శిగా కంబంపాటి సతీష్, కార్యనిర్వాహక సభ్యు లుగా కె.శివ, ఎం.కిరణ్ కుమార్ జె.సురేష్, చంద్ర శేఖర్ తది తరుల నూతన కమిటీలో నియామకమ య్యారు.

## నాయకులు పార్టీ మారిన మాత్రాన బిఆర్ఎస్ పార్టీకి ఎటువంటి నష్టం లేదు

**కార్యకర్తలే మా బలం...**

**రామావత్ దస్రు నాయక్**



కొండ మల్లేపల్లి, మే 02, ప్రజా జ్యోతి: నల్గొండ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గెలుపు ఖాయం అని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అధ్యక్షుడు రామవత్ దస్రు నాయక్ అన్నారు. గురువారం కొండ మల్లేపల్లి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి అత్యధిక మెజారిటీతో గెలుస్తారు అని వారు అన్నారు. అదే విధంగా కొంత మంది కాంగ్రెస్ నాయకులు కొండ మల్లేపల్లి మండలంలో బిఆర్ఎస్ పార్టీ ఖాళీ అయింది అనడం అవాస్తవం అని, కొంత మంది స్వార్థ నాయకులు వారు వ్యక్తిగత ప్రయోజనాల కోసం పార్టీ మారారు అని, నాయకులు పార్టీ మారిన తమకు ప్రతి గ్రామంలో నిజమైన కార్యకర్తలు అలాగే ఉన్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు గుండెబోయిన లింగం యాదవ్, రామవత్ శ్రీను నాయక్, మాజీ ఎంపీటీసీ నేనవత్ శంకర్ నాయక్, పెడిశెట్టి సత్య నారాయణ, తులసిరాం, ఇస్లావత్ గోవింద్ నాయక్, నరేందర్, వెంకటేష్, పాండు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యుల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకి వినతి



నడిగూడెం , మే 02, ప్రజా జ్యోతి: గ్రామీణ ప్రాంతాల్లో గ్రామీణ వైద్యులు ఎదుర్కొంట సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారంరోజు నడిగూడెంలో జరిగిన కాంగ్రెస్ ప్రచార సభలో పాల్గొన్న గౌరవ మంత్రి వర్యులు ఉత్తంకుమార్ రెడ్డి,కోదాడ గౌరవ శాసన సభ్యులు ఉత్తం పద్మావతిని కలిసి గ్రామీణ వైద్యులు వినతి పత్రం అందించారు. గ్రామీణ వైద్యులపై జరుగుతున్న దాడులను ఖండించి వారిని కాపాడాలని కోరారు. గ్రామీణ వైద్యులకు ప్రభుత్వ ఆధీనంలో శిక్షణ ఇచ్చి ఫస్టెయిడ్ సర్టిఫికెట్ ప్రభుత్వం పరంగా అందజేయాలని కోరుతూ వినతి పత్రంలో వివరించారు.ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘువీరారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతుకూరు వెంకటరెడ్డి, నడి గూడెం మండల ఆర్ఎంపీలు,పీఎంపీల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీరాములు, కార్యదర్శి సైదులు, గౌరవ అధ్యక్షులు దున్న వీరబాబు,తన్నీరు సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ గురుస్వామి,కోశాధికారి వీరబోయిన సైదులు,సీనియర్ వైద్యులు కామల్ల ప్రభాకర్,అర్జున్,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు టీ షర్టులు అందజేసిన గౌడ లక్ష్మణ్ ఫౌండేషన్

రాజాపేట, మే 2 (ప్రజాజ్యోతి) : రాజపేట మండల కేంద్రంలో గౌటె ఫౌండేషన్ ఆధ్వర్యంలోగురువారం క్రీడాకారులకు టీ షర్ట్లు గౌటె ఫౌండేషన్ ఛైర్మెన్ గౌటె లక్ష్మణ్ పద్మావతి లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు సున్నం బట్టి రాజు, వరిమడ్ల కనకయ్య, రామ్ గొల్ల శీను, పెద్దోళ్ల ప్రభాకర్, మెడిశెట్టి సురేష్, చెరుకు కరుణాకర్, దోమల ఆంజనేయులు, గౌటే భాస్కర్, గౌటే అరుణ్, దార్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులు సంతోషం వ్యక్తం చేసి గౌటే లక్ష్మణ్ పద్మావతి లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పాను.



## కమ్యూనిస్టుల జెండా పేదలకు అండ

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు**



మోతె మే 2( ప్రజా జ్యోతి ): పేద ప్రజలకు అండ ఎర్రజెండా అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు. గురువారం సిపిఎం పార్టీ మోతే గ్రామ శాఖ ఆధ్వర్యంలో మేడే వారోత్సవాల భాగంగా అమరజీవి ఎడమచంద్ర రెడ్డి స్మారక స్తూపం వద్దసిపిఎం పార్టీ జెండాను ఎగరవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న కార్మిక వర్గం జరుపుకొని ఏకైక పండగ మేడే అన్నారు.కార్మికుల రక్తం నుండి పుట్టింది ఎర్రజెండా మాత్రమే అన్నారు.నేటికీ అనేక దేశాలలోఎర్రజెండాపాలన కొనసాగిస్తూ అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోసిపిఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్ రెడ్డి, సిపిఎం సీనియర్ నాయకులు గుంట గాని యేసు, సిపిఎం గ్రామ కార్యదర్శి దోసపాటి పెద్ద శ్రీను, మండల కమిటీ సభ్యులునాగం మల్లయ్య, జిల్లపల్లి నాగయ్య, పార్టీ సభ్యులు అందం వెంకటమ్మ, ఎడమ పద్మ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలు జంపాల స్వరాజ్యం, దోసపాటి చిన్న శ్రీను,రాములు,మల్లయ్య వెంకన్న బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## తాగుడుకు బానిసై వ్యక్తి ఆత్మహత్య



అనంతగిరి మే2షౌప్రజా జ్యోతి): తాగుడుకు బానిసై వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని తమ్మర బండ పాలెం లో చోటుచేసుకుంది. పోలీసులు, గ్రామస్తుల వివరాల ప్రకారం...తమ్మరబండ పాలెం గ్రామానికి చెందిన చింతకాయల వీరయ్య వయస్సు 28 సం"లు, వృత్తిరీత్యా కులీ పనులు చేసేవాడని అన్నారు.గత కొద్ది రోజులుగా పనికి వెళ్ళాకుండా అతిగా మద్యం తాగుతూ జులాయిగా తిరుగుతు వున్నాడని అన్నారు.ఆ క్రమములోనే తన జల్సాలకు డబ్బులు లేక పోవడంతో ఇంట్లో తల్లిదండ్రులు డబ్బులు ఇవ్వకపోవడముతో జీవితం పై విరక్తి చెంది 27 తేదీన శనివారం సాయంత్రం 6 గంటల సమయములో తమ్మరబ%శీ%డపాలెం చెరువు వద్ద పురుగుల మందు తాగినట్లు తెలిపారు. చెరువు వద్ద పడి ఉన్న వ్యక్తిని గుర్తించి తల్లిదండ్రులకు చేరవేయడంతో కోదాడలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. వైద్యుల సూచనలతో మెరుగైన చికిత్స కొరకు సూర్యాపేట ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం రాత్రి 8:30 ప్రాంతంలో మృతి చెందినట్లు తెలిపారు. అతని తల్లిదండ్రులైన మహాలక్ష్మమ్మ తండ్రి నర్సయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు.

# రఘువీరా రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

**మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**





మునగాల మే 2 (ప్రజా జ్యోతి): పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మునగాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రఘువీరారెడ్డి ప్రచార కార్యక్రమాన్ని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్దేశించి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా ఈ గడ్డపై అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతున్నామని, దానికి నిదర్శనంగానే మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తం పద్మావతి రెడ్డిని ప్రజలు 58 వేల పైచిలుకు మెజార్టీతో గెలిపించాలని, రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కూడా అంతకంటే ఎక్కువ మెజార్టీ వచ్చి ఎంపీ అభ్యర్థి రఘువీరారెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమానికి సిపిఐ సిపిఎం కలిసి రావడం చాలా సంతోషంగా ఉందని వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి మాట్లాడుతూ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో కోదాడ నియోజకవర్గం లో 420 కోట్ల నిధులు తీసుకొచ్చామని ఎంపీ అభ్యర్థి రఘువీరారెడ్డిని గెలిపిస్తే కేంద్రంలో కూడా అధికారంలో ఉండి అత్యధిక నిధులు తీసుకువచ్చి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని ఆమె అన్నారు. మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం మోడీ రైతు వ్యతిరేక ప్రభుత్వమని, రాజకీయాలను పక్కకు పెట్టి బాలరాముడు గుడి కట్టామని మాయ మాటలు చెబుతూ కాలం వెళ్లబుచ్చుతూ మళ్లీ అధికారంలోకి రావాలని చూస్తున్నారని ఇదంతా చూస్తున్న బాల రాముని కళ్ళనుండి నీళ్లు వస్తున్నాయని ఈ రాక్షస పాలన తరిమికొట్టాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని ఈ ప్రాంతంలో రావి నారాయణరెడ్డి కంటే నెహ్రూ ఓట్లు ఎక్కువ వచ్చాయని అదేవిధంగా రాహుల్ గాంధీ కంటే రఘువీరా రెడ్డికి ఎక్కువ మెజార్టీ ఓట్లు వచ్చి నల్లగొండ జిల్లాను పార్లమెంటులో ఒక ప్రత్యేక స్థానాన్ని కల్పించాలని ఆయన అన్నారు. జానారెడ్డి మాట్లాడుతూ అటు రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం, బిజెపి ప్రభుత్వం వారు ఇచ్చిన హామీలను మరిచి పాలన కొనసాగించారని దానికి ప్రతిఫలంగా తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్కు ప్రజలు గుణపాఠం చెప్పారని అదేవిధంగా దేశంలో కూడా మోడీకి బిజెపి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని, ఎస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలను కచ్చితంగా అమలు చేస్తుందని పార్లమెంటు ఎన్నికలు ముగిసిన వెంటనే రెండు లక్షల రుణమాఫీ తో పాటు అన్ని రకాల హామీలను నెరవేరుస్తామని రఘువీరారెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించి నల్లగొండ ఘన కీర్తి సాధించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తో పాటు కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి జానారెడ్డి చందర్రావు మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి, సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్ మిత్రపక్షాల నాయకులు బుర్రి శ్రీరాములు మల్లు నాగార్జున రెడ్డి దేవర వెంకటరెడ్డి వెంకటేశ్వర్లు మునగాల మండల అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి జెడ్పిటిసి నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ ఎంపీపీ ఎలక బిందు నరేందర్ రెడ్డి వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చి పాపయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, కాసర్ల కోటేశ్వరరావు, వేనేపల్లి వీరబాబు గ్రామ శాఖ అధ్యక్షుడు కోమ్ము ఈదరావ్, మునగాల గ్రామ సర్పంచ్ చింతకాయల ఉపేందర్, మునగాల మాజీ సర్పంచ్ భీమ్పంగు అక్కమ్మ శంకర్ బీసీ సంఘం నాయకులు చింతకాయల నాగరాజు ,బెజవాడ గోవర్ధన్ అక్కినపల్లి రవి, మైనార్టీ సంఘం నాయకులు రషీద్ మరియు ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# నిరుద్యోగుల పిలుపుతో వచ్చాను

**నిరుద్యోగుల గొంతుకనవుతా.**

**నిరుద్యోగుల పోరాటంలో ఐదు రోజుల ఆమరణదీక్ష-12 క్రిమినల్ కేసులు.**

**గెలిచినా ఓడినా విద్యార్థులు,నిరుద్యోగుల పక్షాన పోరాడుతా.**

**సమస్యలపై అవగాహన లేకుండా రాజకీయ స్వలాభం కోసం వచ్చే వారిని నమ్మొద్దు.**

**సూర్యాపేటలో జోలే పట్టి గ్రంధాలయానికి సౌకర్యాలు కల్పిస్తా.**



సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 02 (ప్రజాజ్యోతి): నల్లగొండ,ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పాలకూరి అశోకుమార్ పది సంవత్సరాల జర్నలిస్టు జీవితం,లెక్చరర్గా పదేళ్ళ ప్రస్థానం,తెలంగాణ భారతదేశ చరిత్రను లక్షలాది మందికి భోధించిన అనుభవం,ప్రభుత్వ టీవి చావల్ టీ శాట్,మన టీవిలో నిరుపేద విద్యార్థులకు బోదన చేసిన తాను అశోక్ లైన్ అకాడమి స్థాపించి ఆన్లైన్లో తక్కువ పీజుతో నిరుపేద విద్యార్థులకు శిక్షణ అందించడంతో పాటు గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 12' క్రిమినల్ కేసులు,చంచల్ గూడ జైలు జీవితం గడిపిన కాను విద్యార్థుల కోసం ఐదు రోజుల అమరణ నిరాహార దీక్ష చేయడం జరిగిందని దీన్ని గుర్తించిన నిరుద్యోగులు తమకు మద్దతుగా నిలబడాలని పిలుపునీవ్వడంతో నల్లగొండ,ఖమ్మం,వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బరిలోకి దిగుతున్నట్లు ప్రముఖ విద్యావేత్త పాలకూరి అశోకుమార్ తెలిపారు.గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ఎన్ ఫంక్షన్హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.తాను ఎంతో మందిరి విద్యార్థులకు పాఠాలు బోధించడమే కాకుండా నిరుద్యోగుల సమస్యల పరిస్కారం కోసం తిరుగులేని ఉద్యమం చేసిన విషయాన్ని గుర్తు చేశారు.ఎస్ఐ కానిస్టేబుల్ రిజర్వేషన్ ఉద్యమం చేపట్టి రెండున్నర లక్షల మందిని గ్రౌండ్ వరకు తీకొచ్చానన్నారు.పోలీస్ కానిస్టేబుళ్ళ లాంగ్ జంప్ ఈవెంట్స్ విషయంలో అలుపెరగని పోరాటం చేసిన తాను గ్రూప్ 1 ఉద్యోగాల విషయంలో గత పదేళ్ళుగా ఏజ్ రిలెగ్జాషన్ ఇవ్వనప్పుడు-వారికి అండగా ఉన్నానన్నారు.గ్రూప్1లో డీఎస్పీ ఉద్యోగుల హైట్ విషయంలో సర్కార్తో కొట్లాడి 167.6కు ఉన్న హైట్ను 165కి తగ్గించి లక్షలాది మంది నిరుద్యోగులకు న్యాయం చేశానన్నారు.టీఎస్పీఎస్సి పేపర్ లీకేజీలపై పోరాడిన తనను గత బీఆర్ఎస్ ప్రభుత్వం చంచల్ గూడ జైలుకు పంపిందన్నారు.జూనియర్ లెక్చరర్ల నోటిఫికేషన్లో కేవలం ఇంగ్లీషు మీడియంలోనే పరీక్ష వ్రాయాలని నిబందన పెట్టడాన్ని వ్యతిరేకిస్తూ తెలుగు మీడియంలో పరీక్షలు పెట్టేలా కొట్లాడి 5లక్షల మంది తెలంగాణ గ్రామీణ విద్యార్థులకు న్యాయం చేశానన్నారు. నిరఃద్యోగులను గత ప్రభుత్వం మోసం చేసించని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కూడా అలాగే మోసం చేయడానికి ప్రయతిస్తుందన్నారు! గత ప్రభుత్వం ఇచ్చిన నోటిపికేషన్లకే ఈ ప్రభుత్వం కేవలం పరీక్షలు పెట్టి ఒక్క కొత్త నోటిషికేషన్ వేయకపోవడంతో డీఎస్సీ పోస్టులు పెంచాలని గ్రూప్2 పోస్టులు పెంచాలని,టెట్' నోటిఫికేషన్ వేయాలనీ,గురుకుల పోస్టులు మిగలకుండా సంపూర్ణంగా నింపాలనే లక్ష్యంతో ప్రానాలు పనంగా పట్టి ఐదు రోజుల పాటు అమరణ నిరాహారదీక్ష చేసి గత మూడేళ్ళుగా ప్రతి నిరుద్యోగ ఉద్యమంలో పాలు పంచుకొని వాళ్ళకు అండగా నిలబడ్డానన్నారు.ఒక జర్నలిస్టుగా పని చేస్తు తెలంగాణ ఉద్యమంలో ఒక విద్యార్ధిగా ఉస్మానియా యూనివర్శిటిలో జరిగిన ప్రతి ఉద్యమంలో పాలు పంచుకొని ఉద్యమం చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.నిరుద్యోగుల సమస్యలపై ఏ మాత్రం అవగాహన లేని వారు ఎమ్మెల్యే టికెట్ రాకుంటే ఎంపీకి, ఎంపీ టికెట్ రాకుంటే ఎమ్మెల్సీకి పోటీ చేస్తున్నారని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా 2లక్షల ఇయర్ క్యాలండర్ను వెంటనే విడుదల చేయాలి,హైద్రాబాద్లోని ఫార్మా, సాఫ్ట్వేర్ కంపెనీల్లో స్థానికులకు 70శాతం ఉద్యోగాలు ఇవ్వాలని,గ్రూప్ 2కు వెయ్యి, గ్రూప్-3కి 2 వేల ఉద్యోగాలు ఇచ్చి 25వేల పోస్టులకు మెగా డీఎస్సీ నిర్వహించాలన్నారు.కేసీఆర్ ప్రవేశపెట్టిన జోనల్ సిస్టంతో హైద్రాబాద్ రెడ్జోన్గా ఏర్పడి స్థానికేతరులకు ఉద్యోగాలు పోతున్నాయని హైద్రాబాద్ను ఫ్రీ జోన్ చేసి 70శాతం మంది తెలంగాణ వాళ్ళకు ఉద్యోగాలు ఇవ్వాలన్నారు.నిరుద్యోగుల పిలుపుతో వచ్చిన తనకు నిరుద్యోగుల సమస్యలు తెలుసని తాను గెలిచినా గెలవకున్నా నిరుద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని నిరుద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతానన్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గ్రంధాలయంలో పాఠకులు,నిరుద్యోగులు తగిన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని వారి కోసం సూర్యాపేటలో జోలే పట్టైనా.డబ్బులు పోగు చేసి సమస్యలు పరిష్కరిస్తానన్నారు.గ్రంధాలయ ఉద్యమం, తెలంగాణ సాయుధ పోరాటానికి వేదికగా ఉన్న సూర్యాపేట విరుద్యోగులు,మేధావులు అభ్యర్థులు వివరూ.ఎందుకు వస్తున్నారో తెలుసుకొని తమ ఓటు హక్కును సద్వినియోగం చేసి తనను గెలిపిస్తే అసెంబ్లీలో నిరుద్యోగుల పక్షాన ప్రశ్నించే గొంతుకను అవుతానన్నారు.ఈ కార్యక్రమంలో నిరుద్యోగ,విద్యార్థి యువకులు ఆకాష్,పరాల గణేష్,శంకర్,ప్రవీణ్,నవీన్ పట్నాయక్,భాను,విక్రమ్,ఆస్మా, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో రఘువీరారెడ్డిని గెలిపించాలి

కోదాడ టౌన్ మే 02 ( ప్రజా జ్యోతి): మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీరా రెడ్డి హస్తం గుర్తుపై ఓటు వేసి బీజేపీ కి ,బిఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని కాంగ్రెస్ పార్టీ కోదాడ మండల అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున నల్లగొండ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రఘువీరారెడ్డి గెలుపును కాంక్షిస్తూ కోదాడ మండల వ్యాప్తంగా స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశాలలో భాగంగా గురువారం మండలంలోని అల్వాల పురం, దొరకుంట, చిమిర్యాల,మంగళ తండ గ్రామాలలో ఏర్పాటు చేసిన సమావేశాలలో ఆయన పాల్గొని, ప్రతి కార్యకర్త నాయకుడు ఎంపీ అభ్యర్థి రఘువీరారెడ్డి గెలుపునకు కృషి



చేయాలని కోరారు. భారీ మెజార్టీ వచ్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్యారెంటీ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి 200 కోట్లతో కోదాడలో చేసిన అభివృద్ధిని ప్రజలకు క్లుప్తంగా వివరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మందలపు కృష్ణకుమారి, ఎంపీపీ మల్లెల రాణి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈర్ల



సీతారాంరెడ్డి, అమర్ నాయిని వెంకటేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ రేవూరి వెంకటాచారి, మండల ఉపాధ్యక్షులు కొండా పూర్ణ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పులి సులోచన రావు, గ్రామశాఖ అధ్యక్షులు కొత్త గురవయ్య, వెంకటనారాయణ, వెంకటేశ్వర్లు, వీరు నాయక్, వీర ప్రసాద్, కలకొండ బాలకృష్ణ, గద్దల వెంకటేశ్వర్లు, పాలకి సురేష్,శనగల సత్యనారాయణ, ఉదర సైదులు ,మద్దెల వెంకటేశ్వర్లు, భూతం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## నజీర్ ఖాస్మిని సన్మానించిన వినోద్ కుమార్

కొండ మల్లేపల్లి మే 02 ప్రజా జ్యోతి: కొండమల్లేపల్లి మండల కేంద్రానికి చెందిన ముస్లిం మత పెద్ద మౌలానా నజీర్ ఖాస్మి జమియాత్ ఉలేమా ఎ హింద్ మండల అధ్యక్షుడిగా ఐదవ సారి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా అంబేద్కర్ అవార్డు గ్రహీత పెరుమాళ్ళ వినోద్ కుమార్ శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. వినోద్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ముస్లింలను చైతన్య పరుచుటలో తన కృషి ఎంత ఉందని కొనియాడారు. ఇక పైన కూడా ముస్లింలను సామాజిక విద్య, వైద్య, ఆర్థిక, రంగాలలో చైతన్య వంతం చేయడంలో ఎంతో కృషి చేస్తూ ఇంకా సమాజం లో ఎన్నో ఉన్నత పదవులు పొంది సమాజ సేవచేస్తు స్ఫూర్తిదాయకంగా నిలవాలన్నారు.

# భానుడి భగభగ



**నిడమనూరులో 47డిగ్రీల సెల్సియస్ నమోదు..**
**వీస్తున్న వడగాలులు....**
**వేసవిలో నిప్పులు కురిపించనున్న సూర్యుడు**
**రోజు రోజుకు క్రమంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు**

నిడమానూరు,మే02 (ప్రజాజ్యోతి) :నల్లగొండ జిల్లాలో భానుడు భగభగ మండుతున్నాడు. వారం పదిరోజులుగా పగటి, రాత్రి ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. బుధవారం 46డిగ్రీలు,గురువారం 47డిగ్రీలుగా ఉష్ణోగ్రతలు నమోదు కాగా ఈ సీజన్‌లో ఇదే అత్యధికం. మే మొదటి వారంలోనే 47డిగ్రీలకుపైనే ఉష్ణోగ్రతలు నమోదు అయినట్లు వాతావరణశాఖ అధికారులు పేర్కొంటున్నారు. కనిష్ట ఉష్ణోగ్రతలు 29.0 డిగ్రీలుగా నమోదైంది. రాత్రివేళల్లో కూడా ఉష్ణోగ్రతలు పెరగడం మూలంగానే ఉక్కపోతలు ఎక్కువయ్యాయి. గాలివేగం తక్కువగా ఉండటం వల్లే ఉక్కపోతతో ప్రజలు ఇక్కట్లకు గురవుతున్నారు. మార్చి రెండోవారంలో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు ప్రకటించినా.. కొన్ని మండలాల్లో మినహా జిల్లాపై వర్ష ప్రభావం పెద్దగా చూపలేదు. గాలులు వీయడంతో వాతావరణం కొంత చల్లగా మారినప్పటికీ.. గత నాలుగు రోజుల నుంచి ఎండలు మండుతున్నాయి. ఉదయం 07 దాటితే ఇంటి నుంచి బయటకు వెళ్లేందుకు ప్రజలు జంకుతున్నారు. సాయంత్రం 6:30 తర్వాతే బయటికి వస్తున్నారు. ఏప్రిల్ నెలల్లో సగటు 45డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయితే..మే మొదటి వారంలో 47డిగ్రీల వరకు నమోదు కావడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. 2003లో జిల్లా చరిత్రలో అత్యధికంగా 47.3 డిగ్రీల సెల్సియస్‌గా నమోదు కాగా, గతేడాది మే రెండోవారంలో అత్యధికంగా 45.9 డిగ్రీలుగా నమోదు కాగా ఈఏడాది మే నెల ప్రారంభంలోనే 47.0డిగ్రీలు నమోదుకావడంతో ఆ వేడికి ప్రజలు అల్లాడుతున్నారు.ఈ లెక్కన మే నెలలో ఉష్ణోగ్రతలు 50 డీగ్రీలు దాటే అవకాశం కనిపిస్తోందని అధికారులు భావిస్తున్నారు.

**-రోళ్ళు పగిలే ఎండలు**

ఈసారి ఎండలు విపరీతంగా ఉంటాయని ఏప్రిల్ నెల మోతాదులో వడగాల్పులు ఉంటే...మే నెల ప్రారంభం నుంచే వడగాల్పుల ప్రభావం విపరీతంగా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. అసాధారణ వేసవి నమోదవుతుందని భారత వాతావరణ శాఖ తెలిపింది. దీంతో కేంద్రం మార్గదర్శకాలను విడుదల చేసింది.ఎండాకాలం రానే వచ్చింది. భానుడి భగభగలు మొదలయ్యాయి. అయితే ఈసారి ఎండలు ఏ విధంగా ఉండబోతున్నాయి? ఎండకాలాన్ని ఏ విధంగా గడపాలి? అని ఇప్పటినుంచే ఆలోచిస్తున్న వారు లేకపోలేదు. ఈసారి ఎండలు విపరీతంగా ఉంటాయని.మార్చి, ఏప్రిల్,మే నెలలో ఉష్ణోగ్రతలు అధికమొత్తంలో నమోదవుతాయి. మే నెల 02తేదిన47 డిగ్రీలునమోదు కావడంతో పాటు వడగాలుల ప్రభావం విపరీతంగా ఉంటుందని వాతావరణ శాఖ నిపుణులు పేర్కొంటున్నారు. అదేవిధంగా అసాధారణమైన ఎండలు నమోదు అవుతాయని భారత వాతావరణ శాఖ తెలియజేస్తుంది .భారతదేశంలో ఇప్పటికే అనేక ప్రాంతాలలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని వాతావరణ శాఖ పేర్కొంది.

**146 ఏళ్ళకు రికార్డు ఎండలు**

దేశంలో ఈ ఏడాది మే నెల అత్యధికంగా ఉష్ణోగ్రతలు ఎండలు నమోదు అవుతున్నాయని వాతావరణ శాఖ, పేర్కొంది.1877 తర్వాత ఈ ఏడాది అధికంగా ఏప్రిల్ రెండో వారంలో గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదైనట్లుగా తెలిపింది. ఈ మే 02న సగటు గరిష్ట ఉష్ణోగ్రత 47 డిగ్రీలు నమోదయిందని వెల్లడించింది. 146 ఏళ్ళ తర్వాత మళ్ళీ ఈ ఏడాది మే 01 45డిగ్రీ లు,మే02న 47 డిగ్రీ ఉష్ణోగ్రతలు ఇంతగా ఎండలు మండిపోయాయని పేర్కొంది . ఇక మే నెలలో వడగాలుల ప్రభావం ఉంటే.మే నెలలో దేశంలోని చాలా ప్రాంతాల్లో ఎండలు తీవ్రంగా ఉంటాయని వాతావరణ శాఖ పేర్కొంది. ఈసారి భానుడి భగభగలు ఎక్కువగా ఉంటాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేస్తుంది. ఈ క్రమంలో కేంద్రం ఎండకాలనికి మార్గదర్శకాలను జారీ చేస్తుంది.

**-ఎండాకాలం జాగ్రత్త.. కేంద్రం మార్గదర్శకాలు ఇవే...**

ఎండాకాలం ఈసారి జాగ్రత్తగా ఉండాలని తగినంత నీటిని తాగాలని, శరీరం డీ హైడ్రేడ్ కాకుండా హైడ్రేటెడ్ గా ఉంచుకోవడానికి చూడాలని పేర్కొంది. ఓ ఆర్ ఎస్ ఎల్ తాగాలని, మజ్జిగ, పండ్ల రసాలు, నిమ్మరసాలు ఎక్కువగా తీసుకోవాలని పేర్కొంది. వదులుగా ఉండే కాటన్ దుస్తులను ధరించాలని, బయటకు వెళ్ళేటప్పుడు గొడుగు, క్యాప్, టవల్ తో తలను కవర్ చేసుకోవాలని పేర్కొంది. సాధ్యమైనంత వరకు చల్లని ప్రదేశాలలో ఉండడానికి ప్రయత్నించాలని, ఉదయం సాయంత్రం వేళల్లోనే బయట పనులు చేసుకోవాలని వెల్లడించింది.

**సమయంలో బయటకు వెళ్లొద్దు**

ఎండ ఎక్కువగా ఉన్న సమయంలో బయటకు రావద్దని పేర్కొంది. ఉదయం 10-11,మధ్యాహ్నం 12 గంటల నుంచి నాలుగు గంటల మధ్య బయటకు వెళ్లొద్దని సూచించింది. చెప్పులు లేకుండా బయటకు వెళ్లొద్దని, ఒత్తిడితో కూడిన పనులు చేయొద్దని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, వృద్ధులు, మహిళలు ఎండాకాలంలో ఆరోగ్యం విషయంలో అదనపు శ్రద్ధ తీసుకోవాలని పేర్కొంది. పెంపుడు జంతువులను, పిల్లలను పార్క్ చేసిన కార్లలో వదిలి వెళ్ళొద్దని ఎండాకాలంలో కారులో ఉండే వేడి తీవ్రత చాలా డేంజర్ అని వెల్లడించింది.

**వడదెబ్బ తగలకుండా జాగ్రత్త వడదెబ్బ తగిలితే లక్షణాలు ఇవే!!**

వడదెబ్బ తగలకుండా జాగ్రత్త తీసుకోవాలని పేర్కొంది. ఒకవేళ ఎవరికైనా వడదెబ్బ తగిలితే వెంటనే గుర్తించాలని, కళ్ళు తిరగడం, వికారంగా ఉండడం, తలనొప్పిగా ఉండడం, విపరీతమైన దాహం వేయడం, మూత్ర విసర్జన తగ్గడం, మూత్రం రంగు మారడం, గుండె దడ వంటి లక్షణాలు వడదెబ్బ యొక్క సాధారణమైన లక్షణాలని, ఎవరైనా వడదెబ్బకు గురైతే అత్యవసర పరిస్థితిలో 108కి కానీ 102కు కానీ కాల్ చేసి సదరు వ్యక్తిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించాలని పేర్కొంది.ఈసారి ఎండలు మండుతాయని కేంద్రం ముందే హెచ్చరికలు జారీచేశారు.

# రఘువీర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

కోదాడ టౌన్ మే 02 ( ప్రజా జ్యోతి): ఈనెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో నల్గొండ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి నీ భారీ మెజార్టీతో



గెలిపించాలని భారీ నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని స్థానిక గునుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ నుండి రంగా థియేటర్ వరకు బారి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రిజర్వేషన్ రద్దు చేస్తుందని ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న మోదీ ప్రభుత్వాన్ని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలన్నారు. కోదాడ నియోజకవర్గంలో ఎంపీ అభ్యర్థికి అత్యధిక ఓట్లు నమోదు కావాలన్నారు. ఎన్నికల అనంతరం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు నూతన పింఛన్లు మంజూరు చేస్తానన్నారు. ఎన్నికల అనంతరం బిఆర్ఎస్ పార్టీ కనుమరుగు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఎమ్మెల్యే నలమాధ పద్మావతి రెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి, మాజీ ఎమ్మెల్యే వేనెపల్లి చందర్రావు, టీపీసీసి డెలికేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్, పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, సిపిఎం నాయకులు ముత్యాలు, మాజీ సర్పంచ్ పారా సీతయ్య, మండల పార్టీ అధ్యక్షుడు తుమాటి వర ప్రసాద్



రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రేవూరి వెంకటాచారి, పి ఏ సి ఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు